# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 226 | మంగళవారం 12 -08 -2025 | పేజీలు : 12 | వెల-3






విడుదల చేసిన ప్రభుత్వం

బాలికలు, స్త్రీలు, ట్రాన్స్‌జెండర్లకు జీరో ఫేర్ టిక్కెట్

టిక్కెట్ ఇష్యూయింగ్ మెషీన్ల (టిమ్స్)లో ప్రత్యేకంగా ఉమెన్ ఫ్రీ టికెట్ (డబ్ల్యుఎఫ్‌టీ) బటన్

ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ పథకం షురూ


రాజమహేంద్రవరం- కాకినాడ నాన్‌స్టాప్ సర్వీసులకు వర్తించదు

# స్త్రీ శక్తికి తుది కసరత్తు!

-మిగతా2లో

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించిన 'స్త్రీశక్తి పథకం' అమలుకు తుదికసరత్తు జరుగుతోంది. ఈమేరకు సోమవారం విజయవాడలో ఆయా జిల్లాల ప్రజారవాణా అధికారులతో ఆర్టీసీ ఉన్నతాధికారులు సమావేశమై మార్గనిర్దేశం చేశారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజారవాణా అధికారి వైఎస్ఎన్ మూర్తి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదే సమయంలో మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం అమలు విధి విధానాలకు సంబంధించిన జీఓ, మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రకారం తూర్పుగోదావరి జిల్లాలో పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో

## త్వరలో జిల్లాల పేర్లు మార్పు..



ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర?యం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన జీవోఎం భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సత్యప్రసాద్

2లో

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల



మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిక్రూట్‌మెంట్

అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఫలితాలు

ఈ మేరకు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడి

2లో

## పులివెందులలో ఓటుకు పది వేలు ఇస్తున్నారు: పేర్ని నాని



పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలు

ప్రభుత్వంపై వైసీపీ నేత పేర్ని నాని సంచలన ఆరోపణలు

ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపిస్తున్నారన్న మంత్రి

టీడీపీ నేతలు ఓటర్ల ఇంటికి వెళ్లి, ఓటర్ స్లిప్స్ లాక్కుంటున్నారని విమర్శ

ఇవ్వకపోతే బెదిరిస్తున్నారని మండిపాటు

2లో

## పార్టీ విలీనంపై కేసీఆర్ అత్యవసర సమావేశం..!



2లో

ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ

## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు: షర్మిల



ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ప్రతి ఇంటికి చేరుస్తామన్న షర్మిల

నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని ప్రశ్న

బీజేపీ చేతిలో ఈసీ కీలుబొమ్మగా మారిందని విమర్శ

2లో

## అసమ్మతి గళంతో కాంగ్రెస్‌లో దుమారం



మంత్రి పదవిపై అధిషా'నం హామీ ఇచ్చిందన్న డిప్యూటీ సీఎం

రాజగోపాల్‌రెడ్డిని విమర్శిస్తూ తెరమీదకు చల్లమల్ల కృష్ణారెడ్డి

చల్లమల్లకు కాంగ్రెసకు సంబంధం లేదని ప్రకటించిన యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు

ఆసక్తికరంగా మారుతోన్న రాజకీయం

-మిగతా2లో

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అసమ్మతి గ ళం కాంగ్రెసలో దుమారం రేపుతోంది. రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి విషయంలో రోజుకో ఘటన తెరమీదకు వస్తోంది. తాజాగా ఈ నెల 10వ తేదీన ఒక టీ వీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రాజగోపాల్‌రెడ్డి వాదనకు బలం చేకూర్చేలా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాస్తవాలు చెప్పినందుకు ఆయనకు ధన్యవాదాలు అంటూ రాజగోపాల్‌రెడ్డి ఎక్స్ (ట్విటర్)లో ట్వీట్ చేయడంతో కాం గ్రెసలో, రాజకీయపార్టీల్లో చర్చ మొదలైంది. మరోవైపు సోమవారం చల్లమల్ల క ృషా?రెడ్డి రాజగోపాల్‌రెడ్డిని విమర్శిస్తూ నల్లగొండ జిల్లా మర్రిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడితే, ఆయనకు కాంగ్రెసతో సం బంధమే లేదని యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఖండించగా, సంస్థాన్‌నారాయణపురం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చల్లమల్లపై ఫైర్ అయ్యారు.

### మంత్రి పదవి హామీ వాస్తవమే..

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీని వీడి కాంగ్రెసలో చేరిన సమయంలో అధిషా'నవర్గం ఆయనకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా అవకాశం కల్పిస్తామని మాట ఇచ్చిన మాట వాస్తవమని, ఆరోజు తాను ఆ సమావేశంలో ఉన్నానని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన ఒక



## కార్పొరేషన్‌కు ట్రేడ్ కష్టాలు..!

ట్రేడ్ బకాయిల వసూళ్లపై అధికారుల దృష్టి

అడ్డుపడుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నోటీసులు జారీ చేస్తున్న నగర పాలక సంస్థ

-మిగతా2లో

కర్నూలు నగర పాలక సంస్థకు ఆదాయం రావాలంటే టేడ్ లైసెన్సు ఒక మార్గం. అయితే ఏ వ్యాపారం చేసినా నగర పాలకకు ట్రేడ్ లైసెన్సు తీసుకోవడంతో పాటు ప్రతి సంవత్సరం ఫీజు చెల్లించాలి. ఈ క్రమంలో నగర పాలక పరిధిలో 52 వార్డులు ఉండగా ఇందులో 11,814 మంది ట్రేడ్ లైసెన్సు తీసుకున్నారు. దీంతో నగర పాలక సంస్థకు సంవత్సరానికి రూ. 3 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. లైసెన్సు తీసుకుని ఫీజు చెల్లించాలని నగర పాలక అధికారులు దుకాణ యజమానులకు అడుగుతున్నారు. అయితే ప్రజాప్రతినిధులు, స్థానిక కార్పొరేటర్ల అండదండలు చూసుకుని కొందరు వ్యాపారులు తాము ఒక్కపైసా కూడా చెల్లించేది లేదంటూ తెగేసి

## శివుడి దర్శనానికి వెళ్తుండగా విషాదం..

## లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దురెటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే..

పుణెలో లోయలో పడిన భక్తుల పికప్ వాహనం

ఘటనాస్థలంలోనే ఏడుగురు మహిళలు మృతి

కుందేశ్వర్ శివాలయానికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం

దాదాపు 35 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం

మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటన

2లో



# స్త్రీ శక్తికి తుది కసరత్తు!

మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి రానుంది. అయితే, నాన్‌స్టాప్ సర్వీసుల్లో ఈ పథకం వర్తించదని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొనడంతో రాజమహేంద్రవరం–కాకినాడ మధ్య నడిచే నాన్‌స్టాప్ సర్వీసుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణం అనుమతించరు. అదేవిధంగా అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, సప్తగిరి, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని, నాన్‌స్టాప్ సర్వీసులు, స్పెషల్ బస్సులు, అంతర్రాష్ట్ర సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం ఉండదని ప్రభుత్వం పేర్కొంది.

**జిల్లాలో.. ఈ బస్సుల్లోనే ప్రయాణం..** జిల్లాలో రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం డిపోలు ఉన్నాయి. ఈ నాలుగు డిపోల పరిధిలో మొత్తం 205 ఆర్టీసీ సొంత బస్సులు, 78 అద్దె బస్సులు నడుపుతున్నారు. వీటిలో ఆర్టీసీ, అద్దె బస్సులు కలిపి ... జిల్లాలో 37 ఎక్స్‌ప్రెస్‌లు, 27 అల్ట్రా పల్లెవెలుగు, 167 పల్లెవెలుగు బస్సులు స్త్రీ శక్తి పథకంలో మహిళలు ఉచితంగా రాకపోకలు సాగించనున్నారు. డిపోల వారీగా చూస్తే రాజమహేంద్రవరం డిపోలో 22 ఎక్స్‌ప్రెస్‌లు, 15 అల్ట్రా పల్లెవెలుగు, 64 పల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. గోకవరం డిపోలో 14 ఎక్స్‌ప్రెస్‌లు, 12 అల్ట్రా పల్లెవెలుగు, 30 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. కొవ్వూరు డిపోలో ఒక ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఉంది. 42 పల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. నిడదవోలు డిపోలో కేవలం 31 పల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. ఇక స్త్రీశక్తి పథకం అమలులో ఎటువంటి గందరగోళానికి తావులేకుండా టిక్కెట్లు జారీచేసే మెషీన్ (టిమ్స్)లో ప్రత్యేకంగా ఉమెన్ ఫ్రీటిక్కెట్ (డబ్ల్యుఎఫ్‌టీ)పేరిట ప్రత్యేకంగా ఒక బటన్ ఏర్పాటు చేశారు. బాలికలు, స్త్రీలు, ట్రాన్స్‌జెండర్లకు జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడానికి ఈ ఒక్క బటన్ ప్రెస్ చేస్తే చాలు ప్రింటెడ్ టిక్కెట్ బయటకు వస్తుంది. పురుషులకు మాత్రం గతంలో మాదిరిగానే ప్రయాణ దూరానికి అనుగుణంగా ఛార్జీలను నిర్దేశించి టిక్కెట్లు ఇస్తారు.

**టిక్కెట్లపై స్త్రీశక్తి.. జీరో టిక్కెట్ ముద్రణ** ముందు ఊహించినట్టుగానే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్ జారీ చేస్తారు. అయితే దీనిలో చిన్న మార్పులు చేశారు. బాలికలు, స్త్రీలకు ఇచ్చే స్త్రీ శక్తి టిక్కెట్లపై తాము ప్రయాణించే దూరానికి టిక్కెట్ చార్జీ ఎంతవుతుందో ఆ మొత్తం ముద్రించి ఉంటుంది. దానికింద ప్రభుత్వ రాయితీ అంతే మొత్తం పేర్కొంటారు. చివరన టిక్కెట్ చార్జీ జీరోగా చూపిస్తారు. దీనివల్ల ప్రభుత్వం నుంచి తాము ఎంత లబ్ధిపొందామనేది మహిళలు తెలుసుకుంటారని భావిస్తున్నారు.

**అర్హులైన వారందరికీ జీరో ఫేర్ టిక్కెట్..**
వయస్సుతో నిమిత్తం లేకుండా అర్హులైన అర్హులైన ప్రతి బాలిక, మహిళ, ట్రాన్స్‌జెండర్ స్త్రీశక్తి పథకంలో జీరో ఫేర్ టిక్కెట్ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం సాగించవచ్చు. టిక్కెట్ తీసుకునే సమయంలో ఆర్టీసీ సిబ్బందికి తగిన గుర్తింపుకార్డు చూపించి జీరో టిక్కెట్ పొందాలి. భార్యాభర్తలు, పిల్లలు ప్రయాణించే సమయంలో వారికి వేర్వేరుగా టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుంది. బాలికలు, మహిళలకు జీరో టిక్కెట్, బాలురు, పిల్లలకు ప్రయాణ చార్జీతో కూడిన టిక్కెట్ జారీచేస్తాం. టిక్కెట్ల జారీకి సంబంధించి ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఆర్టీసీ సిబ్బందికి ఇప్పటికే తగిన అవగాహన కల్పించాం. శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ పథకం అమలుచేస్తాం. ఆ రోజు ఏ సమయం నుంచి అనేది మార్గదర్శకాల మేరకు ఉంటుంది.

# కార్పొరేషన్‌కు ‘ట్రేడ్’ కష్టాలు..!

చెబుతున్నారు. మరీ ముఖ్యంగా లైసెన్సు ఫీజు చెల్లింపులపై వ్యాపారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది కార్పొరేటర్లు ట్రేడ్ లైసెన్సులు చెల్లించకుండా అడ్డుకుంటున్నట్లు అధికారులే చెబుతున్నారు. కర్నూలు నగరంలో 50 వేలకు పైగా దుకాణాలు ఉండగా అధికారుల లెక్కల్లో మాత్రం 11,814 దుకాణాలకు లైసెన్సులు ఉన్నట్లు చూపిస్తున్నారు. లైసెన్సుకు నగదు వసూలు చేయని దుకాణాలు సుమారు 25 వేలకు వరకు ఉంటాయి. నగర పాలక పరిధిలో మొత్తం 11,814 మంది ట్రేడ్ లైసెన్సులు తీసుకున్నారు. ఇందులో ఇప్పటివరకు 6,546 మంది మాత్రమే చెల్లించారు. మిగిలిన 5,268 మంది చెల్లించలేదు. పాత బకాయిలు రూ.2,71,79,970 ఉండగా కొత్తవి రూ.50,99,939గా ఉన్నాయి. మొత్తం రూ.3,22,79,909 పెండింగ్ ఉంది. శానిటరీ ఇన్స్‌పెక్టర్లకు ప్రత్యేక డ్యూటీలు వేసి ట్రేడ్ లైసెన్సులు వసూలు చేయాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం వసూలులో ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారు.

**దోచుకుంటున్నారు** కర్నూలు నగరంలో సుమారు 7 లక్షలకు పైగా జనాభా ఉంది. చిన్న,పెద్ద దుకాణాలు కలిపి 50 వేలకు పైగా సుమారు ఉంటాయి. నగర పాలక పరిధిలో 11,814 దుకాణాలకు మాత్రమే లైసెన్సులు ఉన్నాయి. నగర పాలక ప్రజారోగ్య విభాగం ప్రతి దుకాణం నుంచి లైసెన్సు, రెన్యువల్ వసూలు చేయాల్సిఉంది. ఈ ప్రక్రియ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటో తేదీలోగా చేయాలి. ఏప్రిల్ నెలాఖరుకు చెల్లించని వారు 25 శాతం అపరాధ రుసుంతో కలిపి చెల్లించాలి. మే ఒకటో తేదీ నాటికి అన్ని దుకాణాల నుంచి పూర్తిస్థాయిలో వసూలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. లేదంటే సంబంధిత అధికారి సొంత సొమ్ము జమచేయాలి. రుసుం చెల్లించిన ప్రతి దుకాణంలోనూ లైసెన్సు ధ్రువీకరణ పత్రం ప్రదర్శించాలి. అయితే నగరంలోని పలు కాలనీల్లో పలువురు దుకాణదారులు ట్రేడ్ లైసెన్సు తీసుకోకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇలాంటి వారికి నగరపాలక అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**ప్రజాప్రతినిధుల వద్దకు పంచాయితీ** ట్రేడ్ లైసెన్సు ఫీజుల విషయంలో స్థానికంగా ప్రజాప్రతినిధుల కలుగజేసుకుంటుండంతో సమస్య మరింత జటిలమవుతోంది. దీంతో చాలా మంది కూడా లైసెన్సు తీసుకోవడం లేదు. దీని వల్ల నగర పాలక ఆదాయానికి గండి పడుతోంది. అన్నీ తెలిసినా కూడా ప్రజాప్రతినిధులు వ్యాపారులను వెనుకేసుకుని రావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు యజమానులైతే ‘మేం మంత్రితోనే చెప్పి స్తాం. మేము కట్టాల్సిన పనిలేదు..’ అని బాహాటం గానే చెబుతున్నారు. దీంతో ఏమిచేయలేని నిస్సహా య స్థితిలో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**పన్ను వసూళ్లపై ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు**
నగర పాలక పరిధిలో ట్రేడ్ లైసెన్సు, ఆస్తి,కుళాయి పన్నులు వసూళ్లు చేయించి ఇస్తామని ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా భావించే పన్ను వసూళ్లకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాము. ఎవరైనా ట్రేడ్ లైసెన్సు చెల్లించని పక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాన్ని సీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, వ్యాపారులు గమనించాలని కోరుతున్నాము.

# అసమ్మతి గళంతో కాంగ్రెస్‌లో దుమారం

**కాంగ్రెస్ నేతలపై తరచూ విమర్శలు** రాజగోపాల్‌రెడ్డి ఇటీవల తరచూ సీఎంపైనా, కాంగ్రెస్ నేతలపైనా నేరుగా విమర్శలకు దిగుతున్నారు. తనకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీని వీడి కాంగ్రెసలో చేరిన సందరరేతోపాటు, పార్లమెంట్ ఎన్నికల సమయంలో నూ భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా డిప్యూటీ సీఎం సైతం రాజగోపాల్ వాదనను బలపరిచేలా వ్యాఖ్యానించడంతో కాంగ్రెసలో రాజగోపాల్ వాదనకు బలం చేకూరినట్లైందని ఆయన వర్గీయులు చెబుతున్నారు. రాజగోపాల్‌రెడ్డి సోదరుడు, మంత్రి వెంకటరెడ్డి మాత్రం ఇటీవల ఢిల్లీ పర్యటన సందరరేగా రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి విషయమై విలేకరులు ప్రశ్నించగా, అది తన పరిధిలోని అంశం కాదని, ఆవిషయమై అధిష్టానం నిర?యం తీసుకుంటుందని పేర్కొనడం గమనార్హం. కాంగ్రెస్ కీలకనేతలు ఒక్కొక్కరుగా రాజగోపాల్‌రెడ్డి వాదనపై ఏదో రకంగా స్పందిస్తుండడం, ఈ చర్చ పతాకస్థాయికి చేరడంతో అధిషా‘నం దీనికి ఎలా ముగింపు పలుకుతుందోనని కాంగ్రెస్ క్యాడర్ ఎదురుచూస్తోంది.

**రాజగోపాల్‌పై విమర్శలతో తెరమీదకు చల్లమల్ల** తాజా పరిణామాల నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన చల్లమల్ల క ృషా?రెడ్డి సోమవారం మర్రిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డిపై విమర్శలు చేయడం, వెంటనే కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆయనపై ప్రతివిమర్శలు చేయడంతో సోషల్‌మీడియాలో దుమారం చెలరేగింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న ధ్యాస మునుగోడు అభివ ృద్ధిపై లేదని క ృషా?రెడ్డి విమర్శించారు. అంతేకాకుండా మంత్రి పదవి, కాంట్రాక్టు రాలేదని రాజగోపాల్‌రెడ్డి అసమ్మతి రాగం ఎత్తుకున్నారని పేర్కొంటూ క ృషా?రెడ్డి విమర్శించడాన్ని రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. చల్లమల్ల క ృషా?రెడ్డికి కాంగ్రెసతో సంబంధం లేదని, అతను కాంగ్రె స్‌లో చేరానని చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నామని యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో కొనసాగుతూ, రాజగోపాల్‌రెడ్డిని ఓడగొట్టేందుకు, కాంగ్రెసను నష్టపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నించారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మా జీమంత్రి జానారెడ్డిని చల్లమల్ల క ృషా?రెడ్డి అసభ్యంగా తిడుతున్నారని తిట్టారని, బ్లాక్‌మనీ కాపాడుకోవడానికే ఆయన కాంగ్రెసలోకి రావాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ఆయన్ని పార్టీలోకి రానీయమని సంజీవరెడ్డి ప్రకటనలో తెలిపారు. మరోవైపు చల్లమల్ల విమర్శలను ఖండిస్తూ సంస్థాన్‌నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే నైతికస్థాయి క ృషా?రెడ్డికి లేదని, మరోసారి నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కోట్లాది రూపాయల సొంత నిధులతో ప్రజాసేవ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డిని విమర్శించే స్థాయి క ృషా?రెడ్డికి లేదన్నారు. ఇంతగా నోరు పారేసుకుంటున్న క ృషా?రెడ్డి భువనగిరి లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎటు పోయారని నిలదీశారు. మొత్తంగా మునుగోడు నియోజకవర్గంలో మరోసారి రాజకీయం వేడెక్కుతుండడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు: షర్మిల

బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా’ఓట్ చోర్ క్యాంపెయిన్’ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏపీలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రతి గడపకు చేరుస్తామని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఓట్ల దొంగ మోదీ తీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని చెప్పారు. ప్రజాస్వామ్యమే ఈసీకి ముఖ్యమని భావిస్తే... రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని షర్మిల ప్రశ్నించారు. డిజిటల్ ఓటర్ జాబితాను ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా? అని నిలదీశారు. దొడ్డిదారిలో గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే బీజేపీ కలుషితం చేసిందని షర్మిల మండిపడ్డారు. స్వతంత్ర వ్యవస్థ అయిన ఈసీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో చేరిందని విమర్శించారు. మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు.

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..
## లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు–2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు–2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి. సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు “ఓట్ల దొంగతనం ఆపండి”, “ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి” అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

**60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు**
కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేత ృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు.

# ఎక్కడి నుంచి ఎక్కడికైనా

## ‘స్త్రీ శక్తి’ శుక్రవారం నుంచే అమలు
## 5 రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
## 8,458 బస్సులు సిద్ధం.. ‘ఆధార్’తో టికెట్
## ‘సూపర్ సిక్స్’లో మరో హామీ అమలుకు రెడీ

సూపర్ సిక్స్ హామీల్లో మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రంలోని మహిళలకు వచ్చే శుక్రవారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ నెల 15న ప్రారంభించబోయే స్త్రీ శక్తి పథకం సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం కసరత్తు పూర్తి చేసింది. మొత్తం బస్సుల్లో 74శాతమున్న ఐదు రకాల బస్సుల్లో మహిళలు, యువతులు, థర్డ్ జెండర్లు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డు చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించవచ్చు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162కోట్ల చొప్పున ఏడాదికి 1,942కోట్ల రూపాయల భారం పడుతుంది. ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందని సోమవారం విడుదల చేసిన జీవోలో రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే పేర్కొన్నారు. అయితే ఎక్స్‌ప్రెస్ బస్సులు రాష్ట్ర పరిధి దాటి తెలంగాణ, కరా?టక, తమిళనాడు వైపు వెళ్లే వాటిలో సరిహద్దులు దాటాక ఉచిత ప్రయాణం వర్తించదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్యత్తులో ఆర్టీసీ కొత్త బస్సులు సమకూర్చనుంది. డ్రైవర్ల కొరత ఉండటంతో ఆన్ కాల్ డ్రైవర్లను నియమించుకుని ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త పడుతోంది. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ అమలుపై కసరత్తు చేసి అమలు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యమే ‘స్త్రీ శక్తి’ అని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# త్వరలో జిల్లాల పేర్లు మార్పు..

తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు మరో ఆరుగురి మంత్రుల బ ృందంతో జీవోఎం కమీటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కమిటీ ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు జీవోఎం కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఈ పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. క ృషా?రెడ్డి వెల్లడించారు. అభ్యర్థులు తమ ఫలితాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ లో చూడవచ్చు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియతో ఈ ఫలితాలను సిద్ధం చేశారు. ఫలితాలతో పాటు స్కోర్‌కార్డులు కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి తుది ఫలితాలతో పాటు స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ఫలితాలు తెలుసుకోండి ఇలా..** అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. ఆ తర్వాత హోంపేజీలో కనిపించే మెగా డీఎస్సీ–2025 ఫలితాలు విడుదల అనే లింక్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు క్యాండిడేట్ లాగిన్‌కు సంబంధించిన పాప్‌అప్ ఓపెన్ అవుతుంది. అందులో యూజర్ నేమ్ పాస్‌వర్డ్ ఎంటర్ చేసి సైన్ ఇన్ అవ్వాలి. అక్కడ స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో అభ్యర్థులు రాసిన మొత్తం పేపర్లు, సాధించిన మార్కులు, టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి. కాగా, ఈ రిక్రూట్‌మెంట్‌కు మొత్తం 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు రెండు సెషన్లలో జరిగాయి. ఏపీతో పాటు తెలంగాణ, కరా?టక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హాజరు శాతం 92.90గా నమోదైంది. ఇక, టెట్ వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే, అభ్యర్థులు హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి సరిచేసుకునే అవకాశం కల్పించారు. ఇది ఆగస్టు 13, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

## పులివెందులలో ఓటుకు పది వేలు ఇస్తున్నారు: పేర్ని నాని

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం దిగజారి ప్రవర్తిస్తోందని, ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల ఇంటికి వెళ్తున్న టీడీపీ నేతలు.. ఓటర్ స్లిప్‌లు లాక్కుంటున్నారని.. ఇవ్వకపోతే ఓటర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. పేర్ని నాని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొత్తపల్లి, నల్లపరెడ్డిపల్లె, ఎర్రిపల్లి, నల్లగొండువారిపల్లిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ స్లిప్పులను తీసుకుంటున్నారని తెలిపారు. ఓటుకు పది వేల రూపాయలు ఆశచూపి.. ఓటర్ స్లిప్పులు ఇవ్వకపోతే బెదిరిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలపై దాడులు చేస్తాం, కేసులు పెడతామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అక్రమాల నేపథ్యంలో రేపు ఉదయంలోపు మళ్లీ ఓటరు స్లిప్పులను పంచాలని పేర్ని నాని కోరారు. రేపు ఒక్కరోజైనా ఎన్నికల కమిషన్ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ క్రమంలో ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రలోభాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వైసీపీ నేతలు వినతి పత్రం అందజేశారు.

## పార్టీ విలీనంపై కేసీఆర్ అత్యవసర సమావేశం..!

ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర?యించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందరరేగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంత ృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర?యించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉద ృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

## శివుడి దర్శనానికి వెళ్తుండగా విషాదం..



పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బ ృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి. ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రి–చించ్‌వాడ్ డీసీపీ శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన** పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మ ృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మ ృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# వణికించిన వర్షం



## కలెక్టర్ ఆదేశాలతో హాస్టల్ విద్యార్థులకు సెలవు
## 94 మి. మీ ల వర్ష పాతం
## నీటిమయమైన ఎరుకల కాలనీ
## వంతెనల వద్ద పోలీసుల పికెటింగ్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 11 :** ఆదివారం అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం జనజీవనాన్ని స్తంభింపజేసింది. దాదాపు 6 గంటల పాటు కురిసిన వర్షంతో జనం బెంబేలెత్తి పోయారు. 94 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్టు వర్షపాతం నమోదయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా కుందునది ఉగ్రరూపం దాల్చింది. కుందునదిలో అప్పటికే 14 వేల క్యూసెక్కుల నీటి ప్రభావం ప్రవహిస్తూ ఉండగా అకాలంగా కురిసిన వర్షం



కారణంగా వాగు వెంట వేసిన వారిపై మునిగిపోతాయన్న రైతుల విజ్ఞప్తి మేరకు కెసిఆర్ అధికారులు నీటి సామర్థ్యాన్ని 12 వేల క్యూసెక్కులకు కుదించారు. వర్షం కారణంగా తిరిగి కుందునది 17వేల క్యూసెక్కుల ప్రవాహంతో ప్రవహిస్తూ ఉంది. భోజనం గ్రామం సమీపంలో ఉన్న కనికల వాగు నిప్పుల వాగు ఉప్పొంగి ప్రవహించాయి ఉధ ృతంగా ప్రవహిస్తున్న పరిషత్ నీటి కారణంగా ప్రజల రాకపోకలకు ఈ గ్రామంలో కీడు అంతరాయం ఏర్పడింది వందల ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగిపోయాయి. లింగాపురం వద్ద ఉన్న గుంపుల వాగు బండి ఆత్మకూరు ఓంకారం మధ్యలో ఉన్న మద్దిలేరు వాగు ఏ కోడూరు ఈర? పాడు గ్రామాల మధ్య ఉన్న సంకలవాగు, ఏకోడూరు గ్రామ సమీపంలో ఉన్న మద్దిలేటి వాగు, పొంగి ప్రవహించాయి. కాకునూరు బండి ఆత్మకూరు భోజనం ఈర్నపాడు సింగవరం గ్రామాల వద్ద ఉన్న వంతెనల పైకి ఎక్కి నీరు ప్రవహించింది. ముందు జాగ్రత్త చర్యగా జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై జగన్మోహన్ ఈ గ్రామాల వద్ద ఉన్న వంతెనల వద్ద పోలీస్ పికెటింగ్ను ఏర్పాటు చేశారు. అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించమని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాల వద్ద కుందూ నది నీరు చేరడంతో అక్కడ హాస్టల్ లోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాల విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. పాఠశాలకు వెంటనే సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించి వేయాలని కలెక్టర్ సంబంధిత తాసిల్దారు పద్మావతిని ఆదేశించినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు తహసీల్దార్ పద్మావతమ్మ ఇన్చార్జి ఎంపీడీవో రామక ృష? వేణి పంచాయతీ కార్యదర్శి అక్బర్ సోమవారం మధ్యాహ్నం ఆదర్శ పాఠశాల వద్దకు చేరుకున్నారు. ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీ తో మాట్లాడి అక్కడి పరిస్థితులను సమీక్షించిన మేరకు పాఠశాలకు సెలవు ప్రకటించి విద్యార్థిని విద్యార్థులను ఇళ్లకు పంపించి



వేశారు.

**నీటిమయమైన ఎరుకల కాలనీ** బండి ఆత్మకూరు గ్రామానికి సమీపంలో ఉన్న ఎరుకల కాలనీ ఉధ ృతంగా కురిసిన వర్షం కారణంగా కాలనీ అంతా నీటిమయమైపోయింది. కాలనీకి సమీపంలో ఉన్న ఆముదాల చెరువు నిండి ప్రవహించడంతోపాటు తెలుగు కాల్వకు సంబంధించిన నీళ్లు కూడా పొలాల ద్వారా ప్రవహించి కాలనీ వైపు పరుగులు తీశాయి. నీళ్లన్నీ ఇళ్లలోకి ప్రవహించడంతో పెద్దలు పిల్లలంతా జాగరణం చేయాల్సి వచ్చింది. కాలనీలోకి నీళ్లు వచ్చాయని తెలిసినప్పటికీ అటు అధికార పార్టీకి చెందిన నాయకులు కానీ ఇటు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కానీ తొంగి చూసిన పాపాన పోలేదు. ఎన్నికల సమయంలో హడావిడి స ృష్టించి ఆ పార్టీ ఈ పార్టీ అన్న తేడా లేకుండా టిఫిన్ లను ఏర్పాటు చేసే నాయకులు కాలనీ నీటిమయం అయిందన్న విషయం తెలిసినప్పటికీ ఏ పార్టీకి చెందిన నాయకులు ఆ దరిదాపులకు కూడా కూడా రాలేదు. ఉదయం నుండి ఆకలితో అలమటించిన కాలనీవాసులకు కొందరు భోజన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది.



## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నుండి బదిలీపై వెళు తున్న రెడ్డి సుస్మిత కి ఘనంగా వీడ్కోలు...



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రెడ్డి సుష్మిత మేడం బదిలీల్లో భాగంగా కర్నూల్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ కి బదిలీ కావడం జరిగింది. బదిలీపై వెళుతున ఆమెకు బ్యాంక్ సిబ్బంది అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున ఆమె మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ప్రతి సిబ్బంది ఇతరులకు, ఖాతాదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అందరితో సంతోషంగా గడిపినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. గత మూడు సంవత్సరాలు కాలం చాలా మంచి గా గడిచిందని, ప్రభుత్వ లక్ష్యాలను, సోషల్ ఆక్టివిటీ మొదలగున లక్ష్యాలను పూర్తిచేయడంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అభివ ృద్ధి కార్యక్రమాలను అమలుచేయడంలో మన గడివేముల గ్రామీణ బ్యాంక్ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. సాహసర సిబ్బంది వెంకటేష్ సార్ మాట్లాడుతూ బ్యాంకు విధులను పకడ్బందీగా నిర్వ హించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని సూచించారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని ఎల్లవేళలా బాగుండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని క్యాషియ వెంకటేష్ సార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ మేనేజర్ నీలిమ, ఆఫీసర్ శివాని మేడం, క్లర్క్ దేవిక, మెసెంజర్ తెలుగు శ్రీనివాసులు, బిజినెస్ కరస్పాండెంట్ మద్దిలేటి, రాజేష్ బాబు, తలారి మహమ్మద్ రఫీ,చిన్న బజారు, వెంకటరమణ,శ్రీకాంత్ మొదలగున వారు పాల్గొన్నారు..

## గడువులోగా అర్జీలను పరిష్కరించాలి
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 అర్జీలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల నుండి వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలను వచ్చాయి. వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, ఆర్ఓ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. నిర్మల్ నగర్‌లోని మున్సిపల్ పార్కును అభివ ృద్ధి చేయాలని డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హుస్సేన్, వెంకటేష్, రాజు, తదితరులు కోరారు. 2. జోహపురం హౌసింగ్ బోర్డు కాలనీ నందు రెండు పార్కులను అభివ ృద్ధి చేయాలని నరసింహ, రాజేశ్వరి, ప్రణీల్ రెడ్డి విన్నవించారు. 3. తనపై ఆన్‌లైన్‌లో పలు అసెస్మెంట్‌లు ఉన్నట్లు చూపిస్తున్నాయని, వాటిని తొలగించాలని ఓర్వకల్లు మండలం బైరపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. 4. 13వ వార్డు బంగారు పేట నందు శ్రీరామ టాకిస్ నుండి ఆర్‌యస్ రోడ్డు వరకు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, తాగునీటి పైప్‌లైన్ మెరుగుపరచాలని స్థానికులు రమణ, ఆయేషా, లక్షణమ్మ విన్నవించారు. 5. 19వ వార్డు రామ్‌నగర్ నందు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు అబ్దుల్ జబ్బార్ కోరారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నీ ఘనంగా సత్కరించిన టీడీపీ ఎంపీ లు.
### ఆపరేషన్ సింధూర్ విజేత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .



**పల్లె వెలుగు నంద్యాల.** భారత సైన్యానికి పూర్తి స్వేఛ్ఛ ఇచ్చి, మన శత్రు దేశాలకు, ప్రపంచ దేశాలకు భారత సైనిక శక్తి, సామార్థ్యాలను తెలియజేసి, ఆపరేషన్ సింధూర్ విజేతగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిలిచారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భాన్ని పురస్కరించుకొని న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలోని ప్రధాన మంత్రి కార్యాలయంలో టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటు టిడిపి పార్లమెంట్ సభ్యులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియజేసి, ఆపరేషన్ సింధూర్ విజేత ప్రధాని మోడీ అంటూ ఘనంగా సన్మానం చేశారు.

## రేపే పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక..
### ఈసీపై అవినాశ్ రెడ్డి విమర్శలు




ఎన్నికల సంఘంపై వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పోలింగ్ బూత్ లను మార్చడం వల్ల ఎవరి ఓటు ఎక్కడుందో ఓటరుకి అర్థం కాని పరిస్థితి ఉందని... రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఓటరుకి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. నల్లపరెడ్డిపల్లె, నల్లగొండువారిపల్లె, కొత్తపల్లెలో టీడీపీ నేతలు ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు తీసుకుంటున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి డబ్బులు పంచుతున్నారని, డబ్బులిచ్చి ఓటరు స్లిప్పులను వెనక్కి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ ద ృష్టికి తీసుకెళ్లినప్పటికీ... ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. నల్లపరెడ్డిపల్లెకి బయటి వ్యక్తులు భారీగా వచ్చారని... వారికి ఈ స్లిప్పులను ఇచ్చి దొంగ ఓట్లు వేయించబోతున్నారని అన్నారు. రిగ్గింగ్ చేసినట్టు కెమెరాల్లో కనిపించకుండా ఇలా ప్లాన్ చేశారని విమర్శించారు. మరోవైపు రేపు ఉదయం నుంచి పులివెందుల జడ్పీటీసీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది.

# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి

## పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా ప్రజలు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మట్టి వినాయకుణి? పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు... రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటిల్లుతోందన్నారు . %ఉూా% విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం, సలార్, మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని, ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని, వాటి ప్రభావం మానవులపైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు.. రసాయనాలు కలిపిన నీటిలో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు వినియోగంతో మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పీఓపీతో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయం పై అవగాహన కల్పించడంతో పాటు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చర్యలు చేపట్టారన్నారు..



కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు ..

## నంద్యాల మార్కెట్ యార్డ్ అభివ ృద్ధికి కృషి చేస్తాం మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసేందుకు అధికారులు మార్కెట్ పాలకవర్గం సమన్వయంతో క ృషి చేద్దామని నూతన మార్కెట్ యాడ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అన్నారు . సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తన చాంబర్లో చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందఠరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు సంబంధించిన అభివ ృద్ధి పనులు , రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు , సహకారాలపై చర్చించడం జరిగిందన్నారు అలాగే మార్కెట్ యార్డ్ నందు ఆఫీస్ బిల్డింగ్ మరమ్మతులకు 10 లక్షల రూపాయలు , ఎగ్జిస్టింగ్ కాంపౌండింగ్ వాల్ మరియు డ్యామేజ్డ్ కోషన్స్ రిపేర్ చేయడానికి 10 లక్షలు మరియు కొన్ని మరమ్మత్తుల నిమిత్తం మొత్తం కోటి 70 లక్షల రూపాయలతో పనులను ఆమోదించడం జరిగిందని తెలిపారు . ఈ సందఠరేగా నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి క ృతజ్ఞతలు తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో మార్కెట్ యార్డ్ అభివ ృద్ధి పనులను ప్రపోజల్ పెట్టడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కల్పన , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్ , డైరెక్టర్లు స్వామి నాయక్ , అజ్మీర్ , నూర్ భాషా , మదర్సా , రవికుమార్ , విజయ గౌరీ , పరిమళ , అనసూయ , నాగలక్ష్మి , లీలావతి , నాగమ్మ , సుమలత పాల్గొన్నారు.

## మూగ జీవుల రక్షణ కోసం పార్లమెంట్ లో గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.
### ఆంధ్రప్రదేశ్ లోని అన్ని అభయారణ్యాల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి.

**పల్లె వెలుగు నంద్యాల.** మూగ జీవుల రక్షణ కోసం పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గళమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని అభయారణ్యాలకు, నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న రోళ్లపాడు అభయారణ్యం రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం పార్లమెంట్ జీరో అవర్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్ లోని అభయారణ్యాల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.




నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం లోని నందికొట్కూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న రోళ్లపాడు అభయారణ్యం రక్షణ కోసం కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని లోక్ సభలో మూగ జీవుల కోసం గళమెత్తారు. రోళ్లపాడును %×త్వస్త్రతీఖ్వస ణవజవశ్రీశీజూఎవత్ శీట ఔఱశ్రీసశ్రీఱటవ ఝఎఙ్ఞ్ రాఎష్ట్రవఎవ% లో ప్రాధాన్య ప్రాజెక్ట్ గా చేర్చి, బ్రీడింగ్ %ఴ% కన్సర్వేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ లోనీ అన్ని అభయారణ్యాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రూ. 243 కోట్లు విడుదల చేసినా, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సున్నా నిధులు మాత్రమే వచ్చిందనీ, ఈ తప్పిదాన్ని కేంద్రం సరిచేసి అవసరమైన నిధులు అభయారణ్యాల రక్షణకు మంజూరు చేయాలని కోరారు.

# ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ నిర్వహణ



**ప్రభుత్వ కార్యక్రమాల సక్రమంగా అమలుచేయడం ద్వారా ప్రజల్లో సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలి**

**అర్జీ దారులతో మర్యాదగా వ్యవహరించాలి**

**గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ ఎస్ ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో వాటికి మండల స్థాయిలోనే పరిష్కారం చూపేందుకు ప్రతి శుక్రవారం నిర్దేశించిన ఒక మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు..ఈ గ్రీవెన్స్ కు జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్డీవో హాజరవుతారన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించడంతో పాటు ఇప్పటివరకు మండలాలలో వచ్చిన అర్జీలను ఏ విధంగా పరిష్కరించారు అని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీలు తీసుకునేటప్పుడు అధికారులు అర్జీ దారులతో మర్యాదగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు..వారి సమస్యను ఓపికగా వినాలని కలెక్టర్ సూచించారు..ఈ అంశంపై ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని, కొంతమంది అధికారులపై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా క ృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి సానుకూల స్పందన వచ్చేలా చూడాలన్నారు.. పెన్షన్ లలో 85 శాతం మాత్రమే సంత ృప్తి ఉందని మిగిలిన 15% ఎందుకు అసంత ృప్తి ఉందో పరిశీలించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు అలాగే సివిల్ సప్లైస్, హాస్పిటల్స్, పారిశుద్ధ్యం టెంపుల్స్ తదితర అంశాల్లో కూడా ప్రజల్లో సానుకూల స్పందనను పెంచేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని తప్పకుండా ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..గత వారంలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ వెల్దుర్తి, గూడూరు, క ృష?గిరి మండలాల తహసిల్దార్ లను ప్రశ్నించారు. గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కి సంబంధించి వారి లాగిన్ లలో ఉన్న కొన్ని అర్జీలను ఇంకా చూడలేదని, ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలని, ఈ అంశంలో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, వక్ ్ఫ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం** జిల్లాలో గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 83 మంది అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు.. గ్రామాల్లో తాగునీరు,వైద్య ఆరోగ్యం, అంగన్వాడీ స్కూల్స్, హాస్టల్స్, హౌసింగ్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు తనిఖీ చేసి అందుకు సంబంధించిన నివేదికను పల్లెకి పోదాం పోర్టల్ లో పొందుపరచి, ఆ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రైతుల మనస్సులు పులకరించే రోజు ఎప్పుడు..?



పల్లె వెలుగు నంద్యాల. హంద్రీనీవా ప్రధాన కాలువలో 3250 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని చూసి తన "మనసు పులకరించిందని" ఎక్స్ ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన నేపథ్యంలో హంద్రీ - నీవా పూర్తి ఆయకట్టుకు నీరు అందించి "రైతుల మనస్సులు" కూడా ఆనందంతో పులకరించేలా ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రారంభమైన హంద్రీ-నీవా ప్రాజెక్టు నిర్మాణం నేటికీ నత్త నడకన సాగుతోందని విచారణ వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం మొదలైన తర్వాత మొత్తంగా 16 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు నిర్వహించినా ఈ ప్రాజెక్టు పురోగతి ముందగించిన విషయాన్ని ఆయన ఈ సందరరేగా గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ ఆలస్యంగానైనా నేటికీ 3,250 క్యూసెక్కుల నీరు ప్రధాన కాలువలో ప్రవహించేలా క ృషి చేసిన చంద్రబాబు నాయుడు గారికి బొజ్జా అభినందనలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు లక్ష్యం 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం... కానీ ఆ లక్ష్యంలో 15% ఆయకట్టుకు కూడా నీరు అందని పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటి దశలో మొట్ట మొదటి పెద్ద రిజర్వాయర్ పందికోన రిజర్వాయర్ ద్వారా కరువు పీడిత పశ్చిమ కర్నూలు ప్రాంతంలో 61,400 ఎకరాలకు నీరు అందించాల్సింది. కానీ నేటికీ 10,000 ఎకరాలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఇదే సందరరేలో కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 106 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపి కోనసీమ చేస్తామని 2014 నుండి ప్రకటన చేస్తూ వచ్చిన మీ ప్రభుత్వమే దీన్ని 66 చెరువులకు కుదించింది. నేడు 66 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని నింపడానికి ఏర్పాట్లు అన్నీ జరిగినా కేవలం నిర్వహణ సంబంధించిన ఏజెంట్లను ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంతం త్రాగు, సాగునీరు అందక కరువుతో అల్లాడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల పూర్తిస్థాయి నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ, చెరువులకు నీటి పంపిణీ నిర్మాణ సంస్థ ఏర్పాటు తదితర అంశాలపై ద ృష్టి సారించి డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 66 చెరువులకు, పందికోన రిజర్వాయర్ ఆయకట్టుతో సహా హంద్రీ-నీవా ఆయకట్టుకు పూర్తిగా నీరు అందేలా చేయాలని చంద్రబాబునాయుడు గారికి బొజ్జా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దీనికి తగినట్లుగా కార్యాచరణ చేపట్టి పూర్తి చేసిన రోజే "రైతుల మనసు నిజంగా పులకరిస్తుందని" బొజ్జా పేర్కొన్నారు.

## ఫోస్టర్ అడాప్షన్ కార్యక్రమం ద్వారా అనాథ పిల్లలకు కుటుంబ వాతావరణం కల్పించండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అనాథ పిల్లలకు కుటుంబ వాతావరణం కల్పించడమే ఫోస్టర్ అడాప్షన్ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఫోస్టర్ అడాప్షన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోస్టర్ అడాప్షన్ అనేది తల్లిదండ్రుల సంరక్షణ లేని పిల్లలకు తాత్కాలిక ఇల్లు మరియు సంరక్షణ అందించే వ్యవస్థన్నారు.. పిల్లలు వివిధ కారణాలవల్ల తమ కుటుంబాలతో ఉండలేనప్పుడు ఫోస్టర్ అడాప్షన్ ద్వారా తీసుకునే తల్లిదండ్రులు వారికి ప్రేమ, భద్రత, స్థిరత్వం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, , జిల్లా మహిళాభివ ృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి పీ.విజయ, డిసిపిఓ టీ.శారద తదితరులు పాల్గొన్నారు..

## ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి క ృతజ్ఞతలు తెలిపారు...పార్లమెంటులోని పీ.ఎం కార్యాలయం లో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర టిడిపి ఎంపీలతో ప్రధాన మంత్రిని కలిసిన ఎంపీ నాగరాజు ఆయనకి అభినందనలు తెలిపారు...ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కి సంబంధించిన పలు విషయాల పై ప్రధాని మోదీ తో చర్చించారు...

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నైపుణ్యం అభివ ృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివ ృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తేదిన వివిధ రకాలైన 11 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 500 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, డాక్టర్స్ కాలనీ బి.క్యాంప్, కర్నూలు లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా %ఙూఅజాబఅఋఎ.ఖజా.స్త్రశీజ.అఅ/ బంవతీ తీవస్త్రఅర్‌తీఫ్‌అశీఅ% లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న 7780478910, 9059290821నంబర్లను సంప్రదించాలన్నారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివ ృద్ధి శిక్షణా అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. సిఐటియు.



పల్లె వెలుగు నంద్యాల. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పిజిఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం, ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి(సి ఐ టి యు) లక్ష్మణ్,తో పాటు ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, ఎల్లాసుబ్బుడు, నాగేంద్ర, సురేష్,గంగయ్య,బాలు, ఓబులేసు, స్వామన్న లతోపాటు 100 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం,ఆటోవర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు)జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక ప్రైవేట్ ఫైనాన్సర్స్ వద్ద అప్పులు, బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ, పిల్లల్ని చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటూ జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గుతాయి. కాబట్టి ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. ఆటో కార్మికులమైన మేము మహిళల ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకం కాదు. మాకు బాడుగలు తగ్గుతాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25,000 ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్నాము. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్పై విధించిన వ్యాట్ తగ్గించాలని అన్నారు. 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని తెలిపారు. అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలని , ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని , వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. పట్టణ, మండల కేంద్రాలలో ప్రయాణికులకు అవసరమైనచోట పార్కింగ్ స్థలాలు కేటాయించాలని , ఓలా, ఓబర్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలని అన్నారు. వాహన ఫిట్నెస్ ఏ.టి.ఎస్ ఆటోమేటిక్ ట్రాక్లు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలని తెలిపారు. వాహన ఫిట్నెస్ ను ప్రభుత్వమే నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహితలో డ్రైవర్లకు భారీ పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే బి.ఎన్. ఎస్లోని 106(1) %ఢ% (2) సెక్షన్లు రద్దు చేసేవిధంగా పార్లమెంట్లో మన ఎంపీలు డిమాండ్ చేయాలని కోరారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైలం దోర్నాల నల్లమల ఘాట్ రెండు బస్సులు ఎదురెదురుగా ఢీ



పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా శ్రీశైలం దోర్నాల నల్లమల ఘాట్ రోడ్డులో రెండు బస్సులు ఎదురెదురుగా ఢీ కొన్నాయి ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇరు బస్సులోని ప్రయాణికులు ఓ బస్సు డ్రైవర్ కి కాలికి తీవ్ర గాయతో బస్సులలో ఇరుక్కున్న డ్రైవర్ కాలు కి స్వల్ప గాయాలైన ప్రయాణికులను దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా బస్సు ప్రమాదంతో దోర్నాల శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది శ్రీశైలం వైపు సుమారు 10 కిలోమీటర్లు దోర్నాల వైపు వాహనాలు రాకుండా నిలుపుదల చేశారు అధికారులు క్రేన్ సహాయంతో బస్సులను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్న దోర్నాల పోలీసు అధికారులు.

# ఐడిబిఐ బ్యాంకును బలహీనపరచవద్దు.

**దేశవ్యాప్త సమ్మెకు సంఫీుభావంగా నిరసన ప్రదర్శన.**

**ఆర్థిక రంగ యూనియన్ల జాయింట్ ఫ్రంట్ నాయకులు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. లాభాల బాటలో నడుస్తున్న, లక్షల కోట్ల రిజర్వులున్న ఐడిబిఐ బ్యాంకును డిజిన్వెస్ట్ మెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర?యించడం దుర్మార్గమని ఎల్ఐసి యూనియన్ నంద్యాల బ్రాంచి సెక్రటరీ కేపీ మనోజ్ అన్నారు. స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఎల్ఐసి యూనియన్ అధ్యక్షుడు రవి శంకర్ శుక్ల ఆధ్వర్యంలో ఐడిబిఐ బ్యాంక్ ఉద్యోగుల, అధికారుల దేశవ్యాప్త సమ్మెకు సంఫీుభావ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దేశంలో 2,100 బ్యాంకు శాఖలతో, 4 లక్షల కోట్ల రిజర్వు నిధులతో ఐడిబిఐ పనిచేస్తున్నదని అన్నారు. 10 ఏళ్ల కిందట నష్టాల్లో ఉన్న ఐడిబిఐ ని ఎల్ఐసి కొని దానిని లాభాల బాటలోకి తీసుకొచ్చిందని అన్నారు. గత మూడు సంవత్సరాల్లో పదివేల కోట్ల లాభాలు సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 7026 కోట్ల నిర్వహణ లాభాల్ని, 209 కోట్ల నికర లాభాన్ని ఐడిబిఐ సాధించిందన్నారు. ఇంత గొప్పగా పని చేస్తున్న ఐడిబిఐ ని డిసిన్వెస్ట్ చేయాలనుకోవటం ప్రైవేటు, విదేశీ కంపెనీలకు ఊడిగం చేయడమేనని అన్నారు. అలాగే రీజనల్ రూరల్ బ్యాంక్ ల షేర్లు అమ్మడానికి ఐపీఓ విడుదల చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్డిఐ అనుమతించి విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తోందని అన్నారు. దేశ ఆత్మ నిరరే ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి చర్యలను "జాయింట్ ఫ్రంట్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇన్ ఫైనాన్షియల్ సెక్టార్" ఆధ్వర్యంలో తాము ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు హరిప్రియ,రమేష్ బాబు,రామక ృష?డు,శేషగిరి, షాకీర్ ,శ్రీవల్లి,దస్తగిరి,శివ నందిని,సత్యనారాయణ, రంగన్నతదితరులు పాల్గొన్నారు.



## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# హజ్-2026 యాత్ర కోసం 2649 దరఖాస్తులు

**-కూటమి ప్రభుత్వం చర్యలతో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య**

**-2019 తర్వాత ఏపీ నుండి అత్యధిక యాత్రికులు**

**-విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు ప్రాధాన్యత**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి .ఆగస్ట్ 11 . (పల్లె వెలుగు ):**ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల తో హజ్-2026 యాత్ర కోసం 2649 మంది యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2314 మంది అర్హులుగా గుర్తించబడ్డారని, 2019 తర్వాత ఏపీ నుండి హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఇదే అత్యధిక దరఖాస్తులని అమరావతి లో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నుంచి వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. హజ్ -2025 యాత్ర కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని, తదుపరి సాంకేతిక కారణాలవల్ల హైదరాబాద్, బెంగళూరు కేంద్రాల నుండి 72 మంది యాత్రికులు హజ్ కు వెళ్లడం జరిగిందన్నారు. దిగ్విజయంగా హజ్ పూర్తి చేసి వచ్చిన ఈ హాజీలకు ఒక్కొక్కరికి లక్ష ప్రకారం 72 మందికి మంజూరు చేయడం, 24 గంటల వ్యవధిలోనే వారి బ్యాంకు అకౌంట్లకు మొత్తాన్ని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని వెల్లడించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం పునరుద్ధరణ, హజ్-2026 కు దరఖాస్తు గడువు పెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లడంతో గన్నవరం పునరుద్ధరణతోపాటు, దరఖాస్తు గడువును కేంద్ర హజ్ కమిటీ పొడిగించిందన్నారు. గడువు పెంపుతో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకునేందుకు ప్రభుత్వ విస్త ృత ప్రచారంతో హజ్-2026 దరఖాస్తుదారుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధాన్యత ఎన్నుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో 128 మంది యాత్రికులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలవారని తెలిపారు. విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకుని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడంతో హజ్ %--% 2026 యాత్రికుల నుండి విజయవాడ ఎంబార్కేషన్




ఎన్నుకోవడానికి విశేషమైన స్పందన లభించిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్-2025 కు ఏపీ నుండి 1618 మంది హాజీలు వెళ్ళగా, వీరందరి సౌకర్యాల కోసం తెలంగాణ,కరా?టక రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏపీ ప్రభుత్వం విస్త ృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2026 హజ్ కు విజయవాడ ఎంబార్కేషన్ పునరుద్ధరణ మరియు మొదటి ప్రాధాన్యతగా దీనికి విశేష స్పందన లభించడంతో కూటమి ప్రభుత్వం మరింత పకడ్బందీగా, విస్త ృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ నుండి వెళ్లే ప్రతి హజ్ యాత్రికునిపై అదనపు ఛార్జీల భారం పడకుండా రూ. లక్ష ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# అధికారులు బాధితుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదు

**ప్రజల సమస్యలు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి::, ఆగస్టు 11 (పల్లె వెలుగు)** జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా నిరీ?త గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్వో లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యలను క్షుణ?ంగా పరిశీలించి అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక ద ృష్టి సారించి నిరీ?త కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు




తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను ద ృష్టిలో ఉంచుకొని సావధానంగా సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు** నంద్యాల మండలం, నడిగడ్డవీధికి చెందిన షేక్ నబిరసూల్ తనకు సొంత ఇల్లు లేదని ప్రస్తుతం బాడుగ ఇంటిలో ఉంటూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు బండిఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా తనకు భూమి లేదని కానీ వేరే వాళ్ళ భూమి తన పేరు మీద చూపడంతో తన కుమార్తెకు ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం వర్తించలేదన్నారు. కావున తన పేరు మీద ఉన్న ఇతరుల భూమిని తొలగించి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్చి సమర్పించారు నంద్యాల మండలం, కానాలగ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ తన కుటుంబానికి చెందిన హౌసింగ్ మ్యాపింగ్ లో గుర్తు తెలియని వ్యక్తిని చేర్చడంతో తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని వెంటనే ఇతనిని మా హౌసింగ్ మ్యాప్ నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 17 మంది కానిస్టేబుల్స్ గా ఎంపికయి ... ఉద్యోగాలు సాధించిన గ్రంథాలయ అభ్యర్దులను అభినందించిన... కర్నూలు జాయింట్ కలెక్టర్ డా. బి నవ్య

### అంకితభావంతో విధులు నిర్వహించాలి.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చదువుతూ కానిస్టేబుల్స్ గా ఎంపికయిన అభ్యర్దులను కర్నూలు జాయింట్ కలెక్టర్ మరియు పర్సన ఇంచార్జ్, జిల్లా గ్రంధాలయా సంస్థ కర్నూల్ డా. బి.నవ్య, %ఃయా% అభినందించారు. ఈ సంధర్భంగా సోమవారం జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో కలిసి అభ్యర్దులు మర్యాదపూర్వకంగా జాయింట్ కలెక్టర్ ను కలిశారు. అభ్యర్దులు భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ గారు ఆకాంక్షించారు.



ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షలలో విజయం సాధించిన 12 మంది లో 4 గురు సివిల్, 8 మంది ఎపిఎస్పి విభాగాలలో ఉద్యోగాలు సాధించారు.

**సివిల్...** 1) లిఖిత,2) రవికుమార్,3) వెంకటేష్, 4) చంద్ర మౌళి వీరు సివిల్ కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారు.

**ఎపిఎస్పీ...** 1) చిన్న ఆంజనేయులు, 2) మౌలాలి,3) లాల్ భాషా,4) అశోక్ నాయక్, 5) కుమార్, 6) ఫరూక్, 7) పోలి కొండ,8) సురేష్ వీరు ఎపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 17 మంది అభ్యర్దులు జాయింట్ కలెక్టర్ (గ్రంథాలయం అడిషనల్ ఇంచార్జ్) సమకూర్చిన పుస్తకాలను చదవడంతోనే ఈవిజయం సాధించామని అభ్యర్దులు జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి. కే ప్రకాష్, అభ్యర్దులు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో శ్రీశైలం లో నిఘా

**పల్లె వెలుగు శ్రీశైలం...** నంద్యాల జిల్లా శ్రీశైలం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డి.ఎస్.పి సూచనలు మేరకు శ్రీశైలం సీఐ ప్రసాదరావు మరియు సిబ్బంది డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సాక్షి గణపతి, హటకేశ్వరం, దాసరి అన్నదాన సత్రం, దేవస్థానం ల టోల్గేట్, నంది మండపం జంక్షన్, పాతాళ గంగ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ నందు మొదలగు చోట్ల పరిశీలించారు శ్రీశైలంలో జూదము, గంజాయి తాగడం, మద్యం సేవించడం మొదలైన ఆసాంఘిక కార్యకలాపాలు పై ప్రత్యేక ద ృష్టి సాధించారు.





## సస్యరక్షణ చర్యలతో పంటను కాపాడుకోండి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 11** : సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ రైతులకు సూచించారు. సోమవారం బండి ఆత్మకూరు గ్రామంలో కురిసిన అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటను వ్యవసాయాధికారి పరిశీలించారు. మండలంలో అకాల వర్షం 94.4 మిల్లీమీటర్లు నమోదు కాగా, కాకనూరు, జి లింగాపురం భోజనం, తదితర గ్రామాల్లో వరి మొక్కజొన్న పంట 135 ఎకరాలు దెబ్బతినిందని ఎవో తెలిపారు. భారీ వర్షాలతో పంట పొలాల్లోకి మురుగునీరు చేరినప్పుడు కాలువల ద్వారా తీసివేయాలని అన్నారు వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల 19- 19 -19 లేదా 20 కిలోల పొటాష్ నైట్రేట్ ఎరువులు పై పాటుగా వేయాలని అన్నారు. వడిలో పాము కూడా తెగులు ఉధ ృతి ఎక్కువగా రావడానికి అవకాశం ఉందని, ఈ తెగులు వరిలో దుబ్బు చేసే దశ నుండి ఆకులపై మచ్చలు ఏర్పడిన పెద్దదై పాము కూడా మచ్చలుగా మార్తాయని అన్నారు. ఉధ ృతి ఎక్కువైనట్లయితే మొక్కలు ఎండి వాడిపోతాయని దీని నివారణకు ప్రోఫీకోనజోల్ రెండు మిల్లీలీటర్లు నీటిని కలిపి దుబ్బుకి తగిలేలా 15 రోజులు రెండు సార్లు పిచికారి చేయాలని అన్నారు. మామిడి చీని ఇతర పండ్ల తోటలలో కాఫ్రాక్షి క్లోరైడ్ ఒక లీటర్ నీటికి మూడు గ్రాములు కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా బాక్టీరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సెప్టమైసిన్ సలేాేట్ 0.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పి చికారి చేయాలని రైతులకు వ్యవసాయ అధికారి సూచించారు.

**ప్రతి సర్వే నెంబర్ పంట నమోదు చేయాలి**

బండిఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం నందు రైతు సేవ కేంద్ర సిబ్బందితో ఏఎస్ఓ అరుణాదేవి ఏవో పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి సర్వే నంబరు పంట నమోదు చేయాలని ఈ సంవత్సరం సాగుభూమితోపాటు బీడీ భూములు కూడా ఈ పంట అప్ నందు నమోదు చేయాలని సిబ్బందిని హెచ్చరించారు ఖరీఫ్ 2025 పంటల మోదుకు సెప్టెంబర్ 17 తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది మధు, చక్రీధర్ రెడ్డి, రామక ృష?, వసుంధర పలువురు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ర్యాలీలో ప్రత్యక్షమైన శశిథరూర్

ఎలెక్షన్ కమిషన్ కు వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భారీ ర్యాలీ చేపట్టింది. పార్లమెంట్ నుంచి ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో విపక్ష ఎంపీలు కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం, ఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్ష ఎంపీల ర్యాలీని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనుమతి లేదంటూ బ్యారికేడ్లు అడ్డు పెట్టారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు.

## జిల్లా కలెక్టర్, జేసి లకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**నంద్యాల ప్రతినిధి::, ఆగస్టు 11 (పల్లె వెలుగు)** రక్షాబంధన్ పురస్కరించుకొని.. నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని బ్రహ్మకుమారీలు సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష? చరణ్ మరియు అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... పట్టణంలోని ప్రతి ఒక్కరూ శాంతి సౌభాగ్యాలతో కలిసి మెలిసి జీవించాలని బ్రహ్మకుమారిలు ప్రతి ఒక్కరికి రాఖీలు కట్టడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. మనం నిద్ర లేవగానే భగవంతుని ప్రార్థించుకొని కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. ఈర్ష, పగ, ప్రతీకారం వంటి ద్వేషాలను పూర్తిగా తొలగించుకొని సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలన్నదే రక్షాబంధన్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



## మయన్మార్ లో కిడ్నాప్ కు గురైన ఆంధ్రప్రదేశ వారిని సురక్షితంగా తీసుకురండి.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్రప్రదేశ్ కు చెందిన యువకులు ఉపాధి నిమిత్తం మయన్మార్ దేశానికి వెళ్లి అక్కడ కిడ్నాప్ కు గురయ్యారనీ వారిని సురక్షితంగా భారత్ కు తీసుకోచ్చేలా కేంద్ర ప్రభుత్వం చూడాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఢిల్లీలో సోమవారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యామ్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిశారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యాం తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మయన్మార్ దేశ సరిహద్దు వద్ద మోసపూరితంగా బంధించబడి తీవ్రమైన హింస, బలవంతపు పనులకు గురవుతున్న ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా యువకులు గండబోయిన భువనేశ్, గండబోయిన దినేశ్ సహా 10 మంది భారతీయుల రక్షణ కోసం అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరారు. వీరిని వెంటనే గుర్తించి సురక్షితంగా భారత్ కు తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మన పౌరుల భద్రత, గౌరవం మా ప్రథమ కర్తవ్యమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిద స్కూల్ /కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించిన శక్తి టీం బృందాలు.

**మహిళలలో సాదికారత,ఆత్మస్తైర్యము నింపడం దీని ముఖ్య ఉద్దేశం.**

**ప్రతి మహిళా ఇతరులపై ఆదారపడకుండా తనను తాను రక్షించుకోవాలి.**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు చైల్డ్ అండ్ ఉమెన్స్ సేఫ్టీ నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు సూచనల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని నారాయణ స్కూల్ నౌమాన్ నగర్,గవర్నమెంట్ జూనియర్ కాలేజీ దీబగుంట్ల, రామక ృష? డిగ్రీ మరియు పిజి కళాశాల, రామలింగారెడ్డి డిగ్రీ /పీజీ బాలికల కళాశాల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గిరినాథ్ సెంటర్, నేషనల్ డిగ్రీ /పీజీ కళాశాలల యందు శక్తి టీం బ ృందాల ద్వారా సెల్ోడిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా నంద్యాల పట్టణ కేంద్రంలోని స్కూల్ మరియు కళాశాలలో ఎన్ సి సి విధ్యార్థినులకు మరియు ఇతర మహిళలకు సెల్ోడిఫెన్స్ పై సాదన చేయిస్తు అవగాహన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది.మహిళలలో సాదికారత,ఆత్మస్తైర్యము నింపడం దీని ముఖ్య ఉద్దేశం. అమ్మాయిలు, మహిళలు తమ భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే, మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి స్వీయ రక్షణ పద్ధతులను తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎలాంటి ఆపద జరగదనే సానుకూల ఆలోచన మంచిదే. ప్రతి ఒక్కరు ఆపత్కాలాన్ని ఎదుర్కుంటారని కాదు. కానీ ఆనుకోకుండా వచ్చిన ఆపదని ఎదుర్కోడానికి మాత్రం ప్రతి మహిళ /అమ్మాయి సిద్ధంగా ఉండాలి. మీమీద ఎలాంటి దాడి జరిగాన ఎదుర్కోగలగాలి. అలాంటి సమయంలో మిమ్మల్ని కాపాడే ఈ ఆత్మరక్షణ పద్ధతుల గురించి తెలుసుకొని సాధన చేయడం ద్వారా ఇవి మీ ప్రాణాలను కాపాడడంతో పాటే ఇతరులను కూడా మీరు రక్షించగలిగే స్థాయిలో ఉంటారు.





## ఏపీ ప్రభుత్వంతో కాసేపట్లో సినీ ప్రముఖుల భేటీ

ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తో టాలీవుడ్ ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు భేటీ కానున్నారు. ఈ మధ్యాహ్నం ఏపీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఫిలిం ఫెడరేషన్ స్ట్రైక్, సినీ కార్మికుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. భేటీ కోసం నాగవంశీ, బన్నీ వాసు సహా పలువురు సినీ ప్రముఖులు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.

# సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయండి





### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్
### 20, 21వ సచివాలయాల అకస్మిక తనిఖీ


**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం ఆయన 20వ దండేగిరి, 21వ ఖడక్‌పుర సచివాలయాలను అకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజల పట్ల జవాబుదారీతనంతో వారి మన్నులు పొందేలా పనిచేయాలని సూచించారు. ప్రజలను పదేపదే తిప్పుకోకుండా మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు. సచివాలయాల్లో ఏవైనా మౌలిక సదుపాయాలు అవసరూ ఉంటే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ.క్యాంపులో ఉన్న రెండు థీమ్ పార్కుల అభివ ృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మలత రెడ్డి, ఇంచార్జీ ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈలు జనార్ధన్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మిద్దె కూలి చనిపోయిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

### కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్నకు 4.50 లక్షల మెగాచెక్కు
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి::, ఆగస్టు 11 (పల్లె వెలుగు)** చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి మట్టిమిద్దే కూలి అక్కడికక్కడే నలుగురు కుటుంబ సభ్యులు మ ృతి చెందడం జరిగింది.

సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా మ ృతుల కుటుంబ సభ్యులకు రూ. 4.50 లక్షల మెగా చెక్కును అందజేశారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామంలో 2024వ సంవత్సరం, ఆగస్టు 2వ తేదీన భారీ వర్షాల వల్ల మట్టిమిద్దే కూలి (తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి) కుటుంబ యజమాని, భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి, నలుగురు అక్కడికక్కడే మ ృతి చెందడం జరిగిందన్నారు. కాగా తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి రెండవ కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులోని ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడిందన్నారు. కుటుంబ సభ్యులందరూ మ ృతి చెందడంతో ఆమె దిక్కులేని విద్యార్థినిగా మిగిలిపోయింది. దీంతో కడప జిల్లా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కానగూడూరు బ్రాంచ్ వారు పిఎం ఎస్ బివై నుంచి రూ. 2 లక్షలు, మరియు పి ఎం జెజెవై నుంచి రూ. 2లక్షలు, క్రాప్ లోన్ యాక్సిడెంటల్ బీమాకు సంబంధించి రూ.50 వేలు,




మొత్తం రూ.4.50 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్న, మరియు ఆమె అవ్వ ఆవుల రామసుబ్బమ్మకు అందజేయడం జరిగింది. ప్రసన్న చిన్న వయసులోనే కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరి విద్యార్థినిగా ఉండడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రసన్న కడపలోని నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోందని ఆమె చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రసన్న బాగా చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ప్రసన్నకు ఆర్థిక సహాయం అందజేయడంలో క ృషిచేసిన ఆళ్లగడ్డ ఆంధ్ర అక్షరాస్యత కేంద్రం వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆర్థిక సాయం అందజేసినందుకు జిల్లా కలెక్టర్ కి, అధికారులకు ప్రసన్న ఆమె అవ్వ క ృతజ్ఞతలు తెలిపారు.

# టిబి వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛందంగా పౌష్టికాహారం అందించండి

### జిల్లాలో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి::, ఆగస్టు, 11 :- (పల్లె వెలుగు)** జిల్లాలో ఉన్న టిబి వ్యాధి గ్రస్తులకు స్వఛరేదంగా పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు చేయూత అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. హెచ్ఐవి, సిఫిలిస్ మరియు టీబి వ్యాధి నిర్మూలనకు సంబంధించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

**ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ.....** జిల్లాలో ఉన్న టిబి వ్యాధి గ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. టిబి వ్యాధిగ్రస్తుల శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ అనే పథకం ద్వారా



తోడ్పాటు ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 800 మంది వ్యాధి గ్రస్తులకు నెలకు రూ.500/- చొప్పున తోడ్పాటు ఇవ్వడం జరుగు జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి వారు 30 మంది టిబి పేషెంట్లకు పౌష్టికాహారం ఇచ్చేలా దత్తత తీసుకున్నట్లు చెప్పారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కూడా స్వఛరేదంగా నమోదై వారి సహాయ సహకారాలు అందజేయాలన్నారు.

జిల్లాలో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధి నిర్మూలనకు కూడా బాధ్యతాయుతంగా క ృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం సందఠరేగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా.. ప్రతి గ్రామం, మండలాల్లో, కళాశాలల్లో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధిపై క్యాంపులు నిర్వహించి ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఎటువంటి అనుమానాలు ఉన్నా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో లేదా సామాజిక కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం హెచ్ఐవి నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, అదనపు డిఎంహెచ్ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

### ఈనెల 12న నంద్యాల పట్టణంలో బ్రహ్మాండమైన ర్యాలీ
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ఆగస్టు, 11 :-** 79వ స్వాతంత్రదినోత్సవం సందఠరేగా జాతీయ సమైక్యతలో భాగంగా నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లాలో నిర్వహించే 'హర్ ఘర్ కా తిరంగా' కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ.... 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీల్లో, మండలాల్లో, జిల్లా కేంద్రంలో నిర్వహించే హర్ ఘర్ గా తిరంగా కార్యక్రమంలో పౌరులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పనుల్లో భాగంగా అమ ృత్ సరోవర్ పనులు జరిగిన ప్రాంతాల్లో ఫోటోలు దిగి సంబంధిత సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను త్రివర? రంగులతో కూడిన దీపాలతో అలంకరించాలన్నారు. అదే విధంగా హర్ ఘర్ తిరంగా సైట్ లో అందరూ నమోదై, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను కూడా డౌన్ లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 12న నంద్యాల పట్టణంలో మార్కెట్ యార్డు నుండి గాంధీ చౌక్ వరకూ హర్ ఘర్ తిరంగా పై బ్రహ్మాండమైన ర్యాలీ




నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

#### ఎరుకల కాలనీని సందర్శించిన అధికారులు
# రెవెన్యూ సిబ్బంది ఎక్కడ?
### భోజనాలు ఏర్పాటు చేసిన పాత్రికేయుడు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 11:** అకాల వర్షం కారణంగా జలమయమైన బండి ఆత్మకూరు గ్రామానికి సమీపంలో ఉన్న ఎరుకల కాలనీని అధికారులు సోమవారం సందర్శించారు. నీటి మునక కు గురి అయిన ఇళ్లను తహసిల్దార్ పద్మావతమ్మ ఇన్చార్జి ఎంపీడీవో రామక ృష? వేణి పంచాయతీ కార్యదర్శి అక్బర్, మండల టిడిపి కన్వీనర్ ముమ్మడి నాగ క ృషా?రెడ్డి తదితరులు పరిశీలించారు. మండల స్థాయి అధికారులు కాలనీని సందర్శించినప్పటికీ, గ్రామ రెవెన్యూ కార్యదర్శి కానీ సహాయకులు కానీ అధికారుల వెంట లేకపోవడం ఆశ్చర్యం కలుపుతూ ఉంది. మరోవైపు నీటిమునుక బాధితులు కూడా రెవెన్యూ కార్యదర్శి సహాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సంఘటన జరిగినా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని మునక బాధితులు విచారణ వ్యక్తం చేశారు. ఉదయం నుండి పసిపిల్లలతో సహా ఆకలితో అలమటించామని బాధితులు శనివారం నారాయణ, గోర్ల సుధాకర్, మల్లె శ్రీనివాసులు, మల్లె రామలింగయ్య బాలస్వామి అరుణకుమార్,హరి తదితరులు, విచారం వ్యక్తం చేశారు. రాత్రి తిరిగి వర్షం పడితే స్థానిక పాఠశాలలో పునరావాస ఏర్పాట్లు చేసుకోమని బాధితులకు తాసిల్దార్ సూచించారు. ఉదయం కాలనీని సందర్శించిన ఇస్మాయిల్ అనే పాత్రికేయుడు కాలనీ వాసులకు సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించారు. ఈ విషయంపై బాధితులు ఇస్మాయిల్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు. అయితే రాత్రిపూట నీటి మునక బాధితులకు భోజన వసతి కల్పించమని తహసిల్దార్ పద్మావతమ్మ సంబంధిత డీలర్ కు చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే తర్వాత తాపీగా వచ్చిన రెవెన్యూ కార్యదర్శి భోజనం విషయం తనకు సంబంధం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది.

# అటు జ్ఞానం.. ఇటు సేవాగుణం..

### ఏలూరులో బుక్ నూక్, కైండ్‌నెస్ వాల్ ఏర్పాటు
### పుస్తక పఠనాన్ని, సేవా గుణాన్ని పెంచేలా చర్యలు
### ఏలూరు జిల్లా ఎస్పీ, జేసీ దంపతుల వినూత్న ఆలోచన



ఏలూరు జిల్లాలో ఇద్దరు ఉన్నతాధికారులు ఉన్నతంగా ఆలోచించారు. ఒకరు జ్ఞానాన్ని అందించే 'బుక్ నూక్ సెంటర్'ను ఏర్పాటు చేయగా.. మరొకరు 'కైండ్‌నెస్ వాల్' ఏర్పాటుతో మనలోని సేవాగుణాన్ని చాటుకునే అవకాశం కల్పించారు. దంపతులైన జిల్లా ఎస్పీ కేవీపీఎస్ ప్రతాప్ కిశోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి ఈ వినూత్న ప్రక్రియకు తెరతీశారు.

**పుస్తకాలు చదువుకోవచ్చు.. తీసుకెళ్లొచ్చు..** ఏలూరు నగరంలో ప్రస్తుతానికి రెండు చోట్ల ఇడా ఆధ్వర్యంలో దీనికి వైస్ చైర్మన్‌గా ఉన్న జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి 'ఏలూరు బుక్ నూక్ సెంటర్'ను ఏర్పాటు చేశారు. ఎస్పీ కార్యాలయం, సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన రెండు అరలతో కూడిన బాక్స్‌ల్లో.. ఎవరైనా తమకు అవసరం లేని పుస్తకాలు ఇక్కడ పెట్టొచ్చు. అక్కడే కాసేపు నిలబడి చదువుకోవచ్చు. కావాలనుకుంటే ఇంటికి తీసుకెళ్లొచ్చు. చదివిన తర్వాత మళ్లీ తీసుకొచ్చి ఇక్కడ పెట్టవచ్చు. ఈ విధానం వల్ల పేదలకు, పుస్తకాలు అవసరమున్న వారికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. దీనిలో కంప్యూటర్, సైన్స్, కథల పుస్తకాలు, ఇతర క్లాసులకు సంబంధించి స్టడీ బుక్స్ కూడా స్థానికులు పెడుతున్నారు. ఇది ఏర్పాటు చేసి రెండు నెలలు కావస్తుండగా నగర వాసులు పుస్తకాలు పెట్టడం, ఇక్కడ నుంచి తీసుకెళ్లి చదువుకోవడానికి అలవాటుపడుతున్నారు.

**కైండ్‌నెస్ వాల్‌తో పేదలకు మేలు..** ఎస్పీ ప్రతాప్ కిశోర్... పోలీస్ అధికారుల సంఘం తరఫున నగరంలోని అమీనాపేట రోడ్డులో పోలీస్ కల్యాణ మండపం వద్ద కైండ్‌నెస్ వాల్‌ను ఏర్పాటు చేయించారు. దీనిలో ఎలక్ట్రానిక్స్ గూడ్స్, మహిళలు, పెద్దలు, చిన్నారులు ఏ వయస్సు వారైనా తమకు అవసరం లేని దుస్తులు, బొమ్మలు, చెప్పులు, షూలు దగ్గర్నుంచి, వంట సామగ్రి, ఇతర వస్తువులను ఈ వాల్ దగ్గర పెట్టి వెళ్లవచ్చు. అవసరమైనవారు ఎవరైనా వాటిని నిరభ్యంతరంగా తీసుకెళ్లొచ్చు. ఇది ప్రారంభించిన రెండు రోజుల్లోనే సేవాగుణం ఉన్న వారు దుస్తులు, షూలు, బెల్ట్‌లు, ఇతర వస్తువులను దానం ఇస్తున్నారు.

**మంత్రి లోకేశ్ అభినందన** మనకు అవసరం లేనివి ఇతరులకు ఉపయోగపడతాయి అనే ఉద్దేశంతో 'కైండ్‌నెస్ వాల్' ఏర్పాటు చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ కిశోర్‌కు మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ తరహా ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత



హన్మకొండలోని మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు మధ్నాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ వారు నిరసనకు దిగారు. అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని కేటాయించే ప్రతిపాదనను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిర?యం కారణంగా మధ్యాహ్న భోజన పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధ ృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకుని, చెదరగొట్టారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.
### ఫిర్యాదిదారుల సమస్యలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి.
### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 10-08-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 83 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందఠరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు



లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని.** 1). నేను గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాను. సదరు విషయం మా నాన్న ద్వారా అతని మిత్రుడైన కె. కిషోర్ తెలుసుకొని అతని అన్న డాక్టర్ కె.సునీల్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ చేయిస్తానని నన్ను మరియు నా కుటుంబ సభ్యులను నమ్మించి 19,84,000/-రూపాయలను తీసుకొని ఆపరేషన్ చేయించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా భయపెడుతున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన ఎస్. సాయి ధనుంజయ్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు ఉయ్యాలవాడ మండలం తుడుమలదిన్నే గ్రామం నందు 1.27 సెంట్ల భూమి కలదు. నా పక్కన పొలం ఉన్న దస్తగిరిరెడ్డి నా పొలంలోని 17 సెంట్ల పొలాన్ని అక్రమించుకొని రెండు సంవత్సరాల నుండి ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని తుడుమలదిన్నే గ్రామానికి చెందిన కె. మోహన్ రావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నా పేరు కె.నరసమ్మ నాకు ముగ్గురు కుమారులు ఇద్దరు కూతుర్లు సంతానం. నా భర్త పేరుమీద 2.64 సెంట్ల భూమి కలదు.నా భర్త మరణానంతరం నాకు రావలసిన 2.64 సెంట్ల భూమిని నాకు తెలియకుండా నా పెద్ద కొడుకు మరియు అతని భార్య కుమారుడిపై అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకం ఉంది.1.28 సెంట్ల భూమిని వేరే వాళ్లకు అమ్ముకున్నాడని నా కుమారుడు మద్దిలేటి పై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామానికి చెందిన కే.నరసమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై పరిశీలించి పరిష్కరిస్తామని ఫిర్యాదుదారులకు ఎస్పీ హామీ ఇచ్చారు.

# రోడ్లు మరియు భవనాల అధికారులు నిద్రపోతున్నారా.

## ఆదోని మునిగిపోతుంటే ఎమ్మెల్యే హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారా.

## నూర్ అహ్మద్,ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 11** జీవనజ్యోతి ఆశ్రమం వద్ద పడిన గుంతలు పూడ్చటంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల వైఖరి నశించాలి.ఆదోనిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు కుంగిపోయి నాశనం అవుతున్నా, ప్రయాణికులు వాహనాలు నడపడంలో ఇబ్బంది పడుతున్నా, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నా కూడా రోడ్ల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు నిద్ర పోతుండడం సిగ్గుచేటు. దీన్ని ఆదోని జిల్లా సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. కేవలం ఒకేసారి వీళ్ళు కాంట్రాక్టు దొరికితే తప్ప రోడ్లు వేసే పరిస్థితి కనపడడం లేదు. ఇది చాలా దుర్మార్గము. ఎప్పటికప్పుడు రోడ్లు పాడైపోయినప్పుడు ఎంతో కొంత అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడం చాలా బాధాకరము. కాబట్టి అధికారులు మానవత్వం వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఆదోని జీవన్ జ్యోతి ఆశ్రమం వద్ద పడిన పెద్ద గొయ్యిని పూడ్చడానికి ఇంతవరకు చర్యలు తీసుకుపోవడం బాధాకరం.ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్కడ గుంతలు పడుతున్నాయి.నిత్యం ప్రమాదాలు జరగడం పరిపాటి అయిపోయింది. కాబట్టి అధికారులు కచ్చితంగా ఆ రోడ్లో ఇంకోసారి గుంతలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అదే విధంగా ఆదోని డివిజన్ మొత్తం పడిన గుంతలు మొత్తం పూడ్చే విధంగా యుద్ధ ప్రాతిపైన చర్యలు చేపట్టాలని ఆదోని జిల్లా సమితి తరపున డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఆదోని నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా ఆదోనిలో వర్షాలకు ఇళ్ళు , దుకాణాలూ నీటమునిగినా ఎన్ని ఇబ్బందులకు గురవుతున్నా కూడా దగ్గరుండి ఆదోని ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి ఆదోనిని వదిలిపెట్టి ఎక్కడో హైదరాబాదులో కూర్చోవటం అనేది చాలా బాధాకరము. కాబట్టి ఇప్పటికైనా ఎమ్మెల్యే స్థానికంగా ఇల్లు కట్టుకొని ఇక్కడే ఉంటూ ఖచ్చితంగా ప్రజల సాధకబాధకాలను పంచుకునే విధంగా ముందుకు వెళ్లాలని ఆయనను విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే మూడున్నర లక్షల మంది ఆదోని జనాభాను పట్టించుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నదని మరొక్కసారి గుర్తు చేస్తున్నాము. మరి ప్రజలను పట్టించుకోకపోతే ఎమ్మెల్యేగా ఎందుకు ఉన్నట్లు అని ఎమ్మెల్యే ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందరరేగా మనవి చేసుకుంటున్నామ రోమ్ నగరం తగలబడిపోతుంటే నీరో



చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్నాడనేల ఉంది ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తీరు. ఎమ్మెల్యే ఇలాగే వ్యవహరిస్తూ పోతే ఆదోని ప్రజల ఆగ్రహానికి ఆయన గురికావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

# ఆదోని మున్సిపాలిటీ 24 వ వార్డు ఉప ఎన్నిక జరిగేనా



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 11** మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సర్పంచ్ జెడ్పిటిసి కౌన్సిలర్ అన్నిచోట్ల ఎన్నికలు జరిగేటప్పుడు ఆదోని మున్సిపాలిటీలో 24 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మమ్మ మరణించి ఐదు నెలలు కావస్తున్న ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదు ఆదోని మునిసిపాలిటీ 24 అవార్డు కౌన్సిలర్ కె లక్ష్మమ్మ మరణించడంతో 24వ వార్డులో అభివృద్ధి కుంటపడడంత ఇంకెన్ని రోజుల్లో ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాలి కల్లుబావి బీసీ కాలనీ శంకర్ నగర్ లో ఇప్పుడు జరుగుతున్నటువంటి 24 వ వార్డు లో రోడ్లు డ్రైన్లు లేక కొన్నిచోట్ల కరెంట్ పోల్స్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమయంలో ప్రజలు ఎవరిని ఒక వీధి లైటు ఐదు రోజులకు ఒకసారి నీళ్లు కొళాయి వదలాలి అని అడగాలన్న కాలువలు తీయాలన్నా ఎవరిని అడగలేకపోతున్నారు. ఎవరినడిగినా నేనేమైనా కౌన్సిలర్ గా ఉన్నానా అంటున్నారు కౌన్సిలర్ ఎన్నికలు జరిగేటప్పుడు కాలిని అభివృద్ధి చెందేదెప్పుడు అని వేచి చూస్తున్నారు.

# దేవుడి నగలను మింగేసిన పూజారి

### 24 గంటల్లో దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు.

### తాలూకా సీఐ నల్లప్ప, సిబ్బందిని అభినందించిన డీఎస్పీ హేమలత.



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 11** ఆదోని మండలం నారాయణపురం గ్రామంలో వెలసిన శ్రీ వసిగేరప్ప తాత దేవాలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో గుడి పూజారి కురువ గొర్రెల వసిగేరప్పను పోలీసులు అరెస్ట్ చేసి. సుమారు రూ.5,99,000 విలువైన 4.386 కిలోల వెండి, 10 గ్రాముల బంగారం ఆభరణాలను ఆయన నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. మట్కా ఆడి అప్పులు తీర్చడం కోసమే పూజారి ఈ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని డీఎస్పీ హేమలత తెలిపారు. ఆభరణాలను అమ్మేందుకు బళ్లారికి వెళ్తుండగా చాగి గ్రామం వద్ద పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. కేసును వేగంగా పరిష్కరించినందుకు తాలూకా సీఐ నల్లప్ప, ఎస్ వి ఎస్ ఐ డాక్టర్ నాయక్ మరియు సిబ్బందిని డీఎస్పీ అబినందించారు.

# సంపూర్ణతా అభియాన్ కింద కర్నూలు జిల్లాకు బంగారు పతకం






## మద్దికెర,చిప్పగిరి, హొళగుంద మండలాల్లో నిర్దేశించిన 6 సూచికల్లో వంద శాతం ప్రగతి ఇదే సూర్తితో జిల్లా అభివృద్ధికి కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సంపూర్ణతా అభియాన్ కింద కర్నూలు జిల్లాకు బంగారు పతకాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సంపూర?తా అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు..సంపూర?తా అభియాన్ పథకం లో భాగంగా సందరరేగా మద్దికెర,చిప్పగిరి, హొళగుంద మండలాల్లో నిర్దేశించిన 6 సూచికల్లో వంద శాతం ప్రగతి సాధించిన నేపథ్యంలో నీతి ఆయోగ్ కర్నూలు జిల్లాకు బంగారు పతకం ప్రకటించింది..ఇందుకు కృషి చేసిన అధికారులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు సన్మానించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన 500 బ్లాకులను కేంద్ర ప్రభుత్వము నీతి ఆయోగ్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాకులుగా ఎంపిక చేసిందన్నారు అందులో కర్నూలు జిల్లాలోని మద్దికెర,చిప్పగిరి, హొళగుంద మండలాలు యాస్పిరేషనల్ బ్లాకులుగా ఎంపికయ్యాయన్నారు.. ఈ మండలాల్లో నిర్దేశించిన 40 సూచికల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, ఇందుకోసం ఒక యాప్ డెవలప్ చేసి, ఎప్పటికప్పుడు వివరాలను అప్లోడ్ చేసి నీతి అయోగ్ కు పంపించామని కలెక్టర్ తెలిపారు..తతాలీతంగా చిప్పగిరి చిప్పగిరి మండలం సౌత్ జోన్ లో ఒకటవ ర్యాంకు, మద్దికర మండలం మూడవ ర్యాంకు సాధించి అవార్డులు పొందాయన్నారు.. ఈ అవార్డుల ద్వారా చిప్పగిరి మండలానికి ఒకటిన్నర కోటి, మద్దికె ర మండలానికి కోటి రూపాయల మొత్తాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందన్నారు.. ఈ నిధుల ద్వారా ఆయా మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని కలెక్టర్ వివరించారు. యాప్ ద్వారా రక్తహీనత, తక్కువ బరువు ఉన్న పిల్లలు తదితర అంశాలను సవివరంగా, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు వీలవుతుందని, అధికారులు ఈ పద్ధతిలో సూచికల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంపూర?తా అభియాన్ పథకం లో భాగంగా చిప్పగిరి, మద్దికెర , హొళగుంద మండలాల్లో నిర్దేశించిన ఆరు అభివృద్ధి సూచికల్లో 100% ప్రగతి సాధించిన సందరరేగా కర్నూలు జిల్లాకు బంగారు పతకం లభించిందన్నారు..ఇందుకోసం ఆయా శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేశారని కలెక్టర్ అభినందించారు.. ఇదే సూర్తితో జిల్లా అభివృద్ధికి పని చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ సంపూర?తా అభియాన్ పథకం కింద జిల్లాకు బంగారు పథకాన్ని సాధించి పెట్టినందుకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారిని, జిల్లా అధికారులను అభినందించారు. భారతదేశంలో 29 రాష్ట్రాల్లో 500 బ్లాక్ లు ఎంపిక కాగా, అందులో కర్నూలు జిల్లాలో ఉన్న మూడు మండలాలు ఈ పథకం కింద ఎంపికై బంగారు పథకం సాధించడం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.. అలాగే కోసిగి మండలం కూడా అన్ని విధాల వెనుకబడి ఉందని, ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న మండలమని, ఈ మండలం అభివృద్ధి పై కూడా దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ, అధికారులు జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులను కలెక్టర్, ఎమ్మెల్సీ సన్మానించారు.. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ నాసర రెడ్డి సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





# పత్తి పంటలను పరిశీలన చేసిన మండల వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 11** సి బెళగల్ మండలంలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పరిశీలించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలు రైతులకు మంచి సమయమే కావున ఈ రెండు రోజులుగా 74.5 మిమీ వర్షపాతం వల్ల రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలియజేశారు. రైతులకు ఈ మంచి ఆశాజనకంగా ఉందని తెలుపుతూ, ఎక్కడైనా ప్రత్తి పంట పొలాల్లో ఎక్కువగా ఉంటే నీటిని బయటికి పంపాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా నీరు ఎక్కువగా ఉన్నప్పుడు పత్తి పంటలు కాయ తొలుచు పురుగుల ద్వారా పత్తి పంట నష్టం వాటిల్లుతుంది. పత్తి పంటలో పూత, పిందె రాలడం ఉన్నట్లయితే నాప్తలిన్ ఎసిటిక్ యాసిడ్ 10 పిపిఎం ద్రావణాన్ని ఒకటి లేదా రెండుసార్లు 10 నుంచి 15 రోజుల మధ్య కాలంలో అవసరాన్ని బట్టి పిచికారి చేసుకోవాలని తద్వారా పూత పిందె రాలడం కొంతవరకు నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా 51 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉందని. మరియు ఎరువు పురుగు మందుల దుకాణాలలో 135 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వివిఎ ఆసీఫ్, వెంకటేష్ మరియు రైతులు పాల్గొన్నారు


# మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తల్లిని హత్య చేసిన కొడుకు అరెస్ట్

### పి.శేషయ్య,మూడవ పట్టణ సిఐ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి,బుధవారపేటలో ఈ నెల 8వ తేదీన మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తల్లిని హత్య చేసిన ఘటన జరిగింది.ఈ కేసులో సోమవారం నిందితుడు రుద్రాక్షల జమ్మన్నను అరెస్ట్ చేసినట్లు మూడవ పట్టణ సిఐ పి.శేషయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఐ తెలిపిన వివరాలు... బుధవారపేటకు చెందిన రుద్రాక్షల ఎల్లమ్మ (70)ను ఆమె కుమారుడు రుద్రాక్షల జమ్మన్న మద్యానికి బానిసయ్యాడు.మందు తాగడానికి తల్లి డబ్బులు ఇవ్వకవడంతో ఈ నెల 8వ తేదీన తల్లి రుద్రాక్షల ఎల్లమ్మను నోరు, ముక్కు మూసి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసి పరారైనట్లు చెప్పారు. రుద్రాక్షల ఎల్లమ్మ కుమార్తె జ్ఞానేశ్వరి పిర్యాదు మేరకు మూడవ పట్టణ స్టేషన్ లో కేసు నమోదు చేసి,విచారణ చేస్తున్న నేపథ్యంలో సోమవారం 16వ వార్డ్,39వ సచివాలయం,బుధవారపేట -3 విఆర్ ఓ దినేష్ ద్వారా నిందితుడు రుద్రాక్షల జమ్మన్న పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిందితుడిని అరెస్ట్ చేసి,రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు తరలించినట్లు సిఐ పి.శేషయ్య తెలిపారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎనిమిదో తరగతి పిల్లలకు ఎలా బోధిస్తారు



**గూడూరు పల్లెవెలుగు ఆగస్టు 11** అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహిస్తున్న గ్లోబల్ స్కూల్ యాజమాన్యం గూడూరు మండల విద్యాధికారి సునీల్ అమ్మ గ్లోబల్ స్కూల్ తనిఖీ తనిఖీలో బయటపడ్డ నిర్వాహకం అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహిస్తే స్కూల్ సీజ్ చేస్తాం ఎంఈఓ సునీల్అమ్మ గూడూరు నగర పంచాయతీలోని పడమర బీసీ కాలనీలో నిర్వహిస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ ఎనిమిదవతరగతి క్లాస్ కు అనుమతి లేకుండా స్కూల్ యాజమాన్యం నిర్వహిస్తున్నారని గూడూరు మండల విద్యాధికారి సునీల్అమ్మకు ఫిర్యాదులు రావడంతో సోమవారం విద్యాధికారి సునీల్ అమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలు దాదాపు 18 మంది విద్యార్థులు 8వ తరగతి చదువుతున్నారని ఈ విద్యార్థులను ఏడవ తరగతి క్లాసులు కూర్చోబెట్టి విద్యను అభ్యసిస్తున్నారని తనిఖీలు బయటపడింది అలాగే విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేసి ఏడవ తరగతి క్లాసులు కూర్చోబెట్టి ఎనిమిదవ తరగతి బోధనలు ఇస్తున్నారని ఇలా విద్యార్థుల జీవితాలతో జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ఆడుకుంటుందని ఎంఈఓ హెచ్చరించారు 8వ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండానే నోట్బుక్ విద్య అందిస్తున్నారని ఈ విధంగా పాఠ్యపుస్తలోకాలు లేకుండా ఎలా విద్యాబోధన అందిస్తున్నారని స్కూలు యజమాని ఆమె ప్రశ్నించారు గతంలో అనేకసార్లు 8వ తరగతి అనుమతులు లేకుండా స్కూలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ యాజమాన్యం మా హెచ్చరికలను లెక్కచేయకుండా ఈ విధంగా స్కూలు నడపడం చట్టపరంగా నేరమని ఇప్పటికైనా అనుమతులు తెచ్చుకొని 8వ తరగతి క్లాస్ నిర్వహించాలని ఆమె హెచ్చరించారు అనుమతులు లేకుండా ఇలాగేనే క్లాసులు నిర్వహిస్తే మొత్తం స్కూలు సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు గూడూరు నగర పంచాయతీలో చాలా స్కూలు ఉన్నాయని వాటిలో కూడా అనుమతులు లేకుండా క్లాసులు నిర్వహిస్తే అటువంటి స్కూల్ లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎనిమిదవ తరగతి క్లాస్ నిర్వహిస్తున్న స్కూల్ యజమానులపై చర్యలు తీసుకుంటూ ఇక్కడ చదువుతున్న 18 మంది 8వ తరగతి విద్యార్థులను ఇండ్లకు పంపిస్తున్నామని ఆమె తెలిపారు ఏది ఏమైనప్పటికీ ఎనిమిదవ తరగతి క్లాస్సుకు అనుమతులు లేకుండానే ఇంత ధైర్యంగా విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేసి ఏడవ తరగతి క్లాసులో కూర్చోబెట్టి ఎనిమిదవ తరగతి విద్యను అందిస్తు టెస్ట్ బుక్ లపై అధిక ధరలు వసూలు చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకొని స్కూలు సీజ్ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గూడూరు మండల పంచాయతీ ప్రజలు కోరుచున్నారు




# చంద్రబాబు, పవన్ అపాయింట్ మెంట్ కావాలని సినీ నిర్మాతలు కోరారు: కందుల దుర్గేశ్

టాలీవుడ్ ఫిలిం ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తో సమావేశమయ్యారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఫిలిం ఫెడరేషన్ స్ట్రైక్ గురించి మంత్రికి సినీ ప్రముఖులు వివరించారు. ఈ సందరరేగా మీడియాతో కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... నిర్మాతల అభిప్రాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఫిలిం ఛాంబర్, ఫెడరేషన్ మధ్య సమస్యకు చర్చల ద్వారా సమాధానం లభిస్తుందని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం అపాయింట్ మెంట్ కావాలని నిర్మాతలు కోరారని... త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పామని మంత్రి తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించామని చెప్పారు.

# గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.






## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన టిడిపి నాయకులు.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న సహకారంను గుర్తు చేసుకుంటూ కర్నూల్ నగర తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తూ థాంక్యూ సీఎం సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొంకతి లక్ష్మీనారాయణ ,దాశెట్టి శ్రీనివాసులు ,ఉట్ల రమేష్, గడిగే ప్రసాద్ ,తారనాథ్, సత్రం రామక ృష?డు, రామక ృష? తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం క ృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో క ృషి చేస్తున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన 11 వ జాతీయ చేనేత దినోత్సవం వేడుకల్లో కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి సంబంధించి అనేక నూతన కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు రెండు వందల యూనిట్ల వరకు విద్యుత్ లో రాయితీ కల్పించడం తోపాటు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వనవాసి వద్ద 77 ఎకరాల్లో టెక్స్టైల్ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుందని వివరించారు .అలాగే ఐదు కోట్ల రూపాయలతో చేనేత కార్మికుల కోసం థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఐదు సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేనేత కార్మికులను పూర్తిగా విస్మరించిందని వివరించారు .

చేనేత కార్మికులకు సంబంధించి ఏ సమస్యను కూడా పరిష్కరింప లేకపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటారని వారు వెల్లడించారు.

# రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికం

### ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ బదిలీవ్వాలి - కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇరాన్ భాష



ప్రొద్దుటూరు ఆగస్టు 11 పల్లె వెలుగు దేశంలో గత సార్వత్రిక ఎన్నికలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అనేక సందేహాలకు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సమాధానం ఇవ్వకపోగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజా స్వామికమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇరాన్ భాష విమర్శించారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని ఒక్క ఓటు విషయంలోనే సమానత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన పవిత్రమైన ఓటు బిజెపి అధికార దాహానికి బలి అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన గెలిచేందుకు బిజెపి ఎన్నికల కమిషన్ నే కలుషితం చేయడం బాధాకరమన్నారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. గత ఎన్నికలలో జరిగిన మోసాలపై అనేక సందేహాలు ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీకి సమాధానాలకు స్పష్టమైన బదిలీవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ సవివరమైన ప్రజెంటేషన్ ద్వారా లేవనెత్తిన సందేహాలు ఆరోపణలు సమాధానం ఇవ్వకపోగా కరా?టక రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ దిక్కుమాలిన డిక్లరేషన్ ఇవ్వాలని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చావుతప్పి కన్నులతో పోయిన స్థితిలో బయటపడినా బిజెపి అరచి కాలంలోనే హర్యానా మహారాష్ట్ర వగైరా రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా అధికార కూటమి గెలవడంలో కూడా ఖచ్చితంగా ఏదో మోసం జరిగిందన్న అనుమానం సామాన్యులకు రావడం సహజం అన్నారు. ఎన్నికల ప్రక్రియలోనే మోసం జరిగితే ప్రజల ఆకాంక్షలకు అర్థం ఏముందన్నారు రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ఆంధ్రప్రదేశ్లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని అన్నారు. అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.

# ఎర్రగుంట్ల గ్రామ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్గా తప్పసి శ్రీరాములు.

### ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన ఎర్రగుంట్ల సొసైటీ చైర్మన్



శిరివెళ్ళ : పల్లె వెలుగు-మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్గా తప్పసి శ్రీరాములు నియమితులయ్యారు. యర్రగుంట్ల గ్రామం కో-ఆపరే టివ్ సొసైటీ చైర్మన్ గా నూత నంగా నియ మితుడైన తప్పసి శ్రీరాములు మరియు కో-ఆప రేటివ్ మెంబర్స్ గ్రామ టిడిపి నాయకులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలిపారు . అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవరామ్ దంపతులను సన్మానించి ధన్యవాదాలు, క ృతజ్ఞతలు, తెలియజేశారు.. ఈ సందరరేగా సొసైటీ చైర్మన్ తప్పసి శ్రీరాములు మాట్లాడు తూ సొసైటీ అభివ ృద్ధికి,రైతుల సంక్షేమ కోసం, శక్తి వంచన లేకుండా, క ృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల టిడిపి నాయకులు కమతం జయరామిరెడ్డి, శీలం ప్రసాద్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవమూర్తి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మండల కేంద్రంలోని కోసిగిలో వెలసిన పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామికి గత మూడు రోజుల నుండి విశేష పూజలు చేపట్టారు.సోమవారం శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఆలయ అర్చకులు వీరేష్ స్వామి, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా గత మూడు రోజుల నుంచితుంగభద్ర జలాలతో అభిషేకం, రుద్రాభిషేకం పంచామ ృతాభిషేకం, వెండి కవచ అలంకరణ, మహా మంగళ హారతులు గావించి విశేష పూజలు చేపట్టారు. ఆలయంలో గోమాత పూజ, గణపతి, నవగ్రహ పూజలు నిర్వహించారు. పద్మశాలి కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు. మార్కండేయ స్వామి ఉత్సవమూర్తిని మంగళ వాయిద్యాలు భజనలతో గ్రామపురవీధుల గుండా ఊరేగించారు.ఆలయ కమిటీ బ ృందం భక్తాదులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేపట్టారు. పద్మశాలి కుల బాంధవులు రథోత్సవంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, కుల బాంధవులు పాల్గొన్నారు.



# 13న మండల ప్రత్యేక సమావేశం



శిరివెళ్ళ : పల్లె వెలుగు -ఆగస్టు 13 బుధవారం ఉదయం 10-30 గంటలకు మండల ప్రజా పరిషత్ అభివ ృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో మండల స్థాయి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ఎంపీడీవో టి ఎస్ ఎస్ శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు. జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు హాజరు కావాలాన్నారు. మండల అభివ ృద్ధి మరియు గ్రామ అభివ ృద్ధి సూచికలపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నందున పైన తెలియజేసిన ప్రతి అధికారులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ స్కూళ్ళు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విచారణలో ఎంఈఓ ఆంజినేయులు దేశాన్ని కించపరిచి మాట్లాడడంతో విచారణ వాయిదా




ఎమ్మిగనూర్ పల్లె వెలుగు ఆగస్టు 11 జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు మద్రి ఆదాము మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టౌన్ ఎంఈఓ ఆఫీస్ నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ,ఆదోని డిప్యూటీ %ఱజూ% వెంకట రమణారెడ్డి ఎమ్మిగనూరు ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజులు, ఫీజ్ స్ట్రక్చర్ బోర్డులు,ఆర్టీఈ,మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న భాష్యం, నారాయణ,గుడ్ షేప్పర్డ్,బ్లాజం కిడ్స్, గుడ్ బేస్, శ్రీ చైతన్య లలో విచారణ చేపట్టడానికి వస్తే ఎమ్మిగనూరు ఎంఈఓ ఆంజినేయులు ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ము కాసి, సాక్షాత్తు డిప్యూటీ డిఇఓ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలోనే దురుసుగా, రౌడీ లాగా, ప్రవర్తించి, దేశాన్ని కించపరిచే విధంగా, అవినీతిని ప్రోత్సహించే విధంగా మాట్లాడితే, జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు దేశాన్ని అవమానించి, అవినీతిని ప్రోత్సహించే విధంగా ఎలా మాట్లాడుతారని ప్రశ్నించగా ఏం చేసుకుంటారో చేసుకోండని విచారణ నుంచి లేచి బయటకు వెళ్లడం జరిగింది. అంతటితో విచారణ డిప్యూటీ డిఈఓ వాయిదా వేయడం జరిగింది త్వరలో డిప్యూటీ డిఈఓ ఎమ్మిగనూరు ప్రైవేటు స్కూల్లుపై సమగ్ర విచారణ మరొకసారి జరిపి, ఎంఈఓ ఆంజనేయులు దురుసుగా మాట్లాడిన మాటను తక్షణమే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి.లేకపోతే పై అధికారులుకు ఫిర్యాదు చేస్తామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజనేయ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు గౌరవ అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవల శాంతి రాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శవల సత్యానందం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకుడు భాస్కర్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విడవని వర్షం - అల్పపీడనం.

### విధి నిర్వహణలో అప్రమత్తం : ఎంపీడీఓ.



శిరివెళ్ళ: పల్లె వెలుగు - మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది రాబోతున్న అల్పపీడనం మరి యు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వితినిర్వహణ లో అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ ఆదేశించారు. రెండు రోజుల్లో 13 వ తేదీ న అల్ప పీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలియ జేసి నందున పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో మురికి కాలువలు పూడిక తీయించి వర్షం నీరు నిలిచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరి యా జ్వరాలు ప్రబలకుండా దోమల నివారణకు ఫ్యాగింగ్ చేయించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ ,స్మాల్ స్టోరేజ్ ట్యాంకులు శుభ్రం చేయించి క్లోరినేషన్ చేసిన నీటిని సర ఫరా చెయ్యాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రస్తుతం కురు స్తున్న వర్షాల కారణంగా ప్రజ లు మట్టి మిద్దెలలో నివసించ కుండా ప్రత్యామ్నాయ వసతు లు చూసుకోమని తెలియజే యాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని రుద్రవరం వెళ్ళే దారిలో గ్రామ మధ్య లో ఉన్న కొండయ్య గారి మట్టి మిద్దె కూలడానికి సిద్ధంగా ఉంది, వారికి నోటీసులు ఇచ్చిన స్పందించడం లేదు. వారిపై సిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ వారు చట్ట బద్ధ మైన చర్యలు తీసుకుంటారని ఆయన తెలియజేశారు.

# వానదేవుడు కరుణించెను రైతుల కళ్ళలో ఆనందం వికసించెను..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలో సుమారు 68.6 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్షం రావడంతో పంటలు ఎండి పోతున్న సమయంలో వానదేవుడు కరుణించడంతో రైతు కళ్ళలో ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఎటు చూసినా నీటితో వంకలు వాగులు ఏకమైపారుతూ వాననీరు ప్రవహించెను. వర్షం రాకతో మండలంలోని ప్రతి ఒక్క చిన్న సన్నకారు రైతు విత్తిన ప్రతి పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ వర్షం రాకతో కుంది నది ప్రవాహం చాలా రద్దీగా ప్రవహిస్తుంది రైతులకు వరి నార్లు వేసుకోవడానికి సమయం ఆసన్నమైందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..



# పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక వేళ వైసీపీ అరాచకాలను ఖండిస్తూ మంత్రి సవితమ్మ నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేడాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 11 గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా తాము వ్యవహరిస్తే విపక్షాలు ప్రజల్లో ఓట్లడగడానికి వచ్చేవా అని మంత్రి సవిత్మ్మ సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిస్తున్న ఉపఎన్నికను రాజకీయం చేసి లబ్ధిపొందాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బెంగళూరు నుంచి వైఎస్ జగన్ ఫోన్లు చేస్తూ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో వివేకా హత్య కేసులో సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర అంటూ తప్పుడు ప్రచారం చేసినవాళ్లే ఇప్పుడు సేవ్ డెమోక్రసీ అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కేవలం తమ ప్రభుత్వం ఏడాదిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. పులివెందులలో నిజమైన అభివ ృద్ధి చంద్రబాబు పాలనలోనే జరిగిందని వెల్లడించారు. జడ్పీటీసీ ఎన్నికలో ప్రజలు స్వఛరేదంగా ఓటేస్తే తమ ముసుగు తొలిగిపోతుందనే ఆందోళన జగన్లో కనిపిస్తోందని తెలిపారు.

# భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మాదాసు లక్ష్మణ్ కు సన్మానం



**భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రానికి చెందిన కవి రచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ ను భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు. శ్రీ వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా అందులో వ్రాసిన కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగింది.కవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది ఈ కవి సమ్మేళనం పుస్తకావిష్కరణ వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా విశిష్ట కవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయిత అయినా సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లా వ్యవసాయ అధికారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజుల నుండి హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు.వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని,రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు.వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు కలిగించాయన్నారు.ఆయన మ ృతి వ్యవసాయ శాఖకు తీరని లోటని పేర్కొంటూ వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ జిల్లా యంత్రాంగం తరఫున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి,ఆర్డీఓ రవి,ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్, గైర్హాజరైన అధికారుల జాబితాను పరిశీలించి, సంబంధిత అధికారికి వెంటనే మెమోలు జారీ చేయాలని ఏఓను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి,ఆర్డిఓ రవి,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్,కార్యక్రమాల నిర్వహణ,సాంస్క ృతిక ప్రదర్శనలు, భద్రతా ఏర్పాట్లు, వేదిక అలంకరణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసెట్స్ పంపిణీకి లబ్దిదారుల జాబితా తయారు చేయాలన్నారు. డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే ఈ కార్యక్రమాలకు షామియానా, కుర్చీలు, వైద్య కేంద్రం, అంబులెన్స్, మంచినీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాళ్లు ఏర్పాటుకు డిఆర్డీఓ కు జాబితా ఇవ్వాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు మినిట్ టు మినిట్ సజావుగా సక్రమంగా నిర్వహించుటకు ఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లయర్ డిటి చంద్రకళ పై చట్టపరమైన చర్యలు తీసుకోండి

## సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రేషన్ డీలర్ల సంఘం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్ట్ 11,** ఎమ్మిగనూరు రూరల్ రేషన్ డీలర్స్ మేము గత కొంతకాలంగా రేషన్ డీలర్స్ గా పని చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను అలాగే ప్రజలకు అసౌకర్యము కలగకుండా ప్రజా పంపిణీ కొనసాగిస్తున్నాము అయితే ఈ నెల ఆరవ తారీఖున మాస్మాన్ దొడ్డి మరియు వెంకటగిరి రేషన్ డీలర్స్ షాపులకు సీఎస్డిటి తనిఖీకి వెళ్లడం జరిగింది. మేడంకి రేషన్ డీలర్స్ సహకరించడం జరిగింది. అయితే ఈ పాస్ మిషన్ కు భౌతిక నిల్వలకు తేడా ఉందని చెప్పడం జరుగుతుంది వాస్తవానికి రేషన్ పంపిణీ చేస్తున్నప్పుడు బియ్యము అనేది కింద పారబోసుకుంటాం కారణం ఏమిటంటే ప్రజలకు తొందరగా వేయగలగటానికి ఆ రకంగా చేస్తూ ఉంటాం మేడం క్రింద పోసుకున్న బియ్యమును తూకం వేసి నిజానికి ఈ పాస్ మిషన్ కు భౌతిక నిల్వలకు తేడా ఉంటే మా మీద చట్టపరమైన చర్యలు తీసుకోండని మేడమ్ గారికి ఎంత చెప్పినప్పటికీ వెనకోకుండా షాపును సీజ్ చేస్తూ తాళం వేసుకొని రావడం జరిగింది ఈ పాస్ మిషన్ ఇవ్వకపోతే మరీ కఠినమైన చర్యలు తీసుకుంటామని భయభ్రాంతులకు, వివక్ష గురిచేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతుండగా దయవుంచి ఎన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా రేషన్ పంపిణీ సక్రమంగా నిర్వహిస్తున్న మా పట్ల మేడం వ్యవహరిస్తున్న తీరును బట్టి బాధ కలిగి మేము మీ దగ్గర రావడం జరిగింది. దయవుంచి మాకు తగిన ఏమి చేసి మాకు జీవనాధారమైన రేషన్ షాపును మాకు ఇప్పించి మా కుటుంబాలను కాపాడుమని వినయముతో కోరుచు న్నాము. లేనియెడల మా యొక్క కార్యక్రమాలను ఉద ృతం చేసి రాష్ట్రా వ్యాప్తంగా ధర్నా చేయటానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించడం జరిగింది

# ఘనంగా డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు/జహీరాబాద్:** రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ జహీరాబాద్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారి జన్మదిన వేడుకలు బహు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు,మిత్రులు,ఆత్మీయులు , విద్యార్థులు ఇలా అందరూ కలిసి డైరెక్టర్ ప్రకాష్ జన్మదిన వేడుకలు బహు ఘనంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేశారు.ఇట్టి జన్మదిన వేడుకలలో శ్రీనివాస్, మేత్రి రాజు,బాబు, ప్రేమ్ రాజ్,కనకరాజ్, రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్, బెల్లాపూర్ రాజు,ప్రభాకర్, ప్రశాంత్,సునీల్,బెన్నీ, క ృపా, విశాల్,వికాస్,మార్టిన్ జాయ్, ప్రిషా జాయ్ తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ల లోశ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల కోలాహలం

## స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

## స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ సర్పంచ్ దంపతులు



**భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి:** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామ ృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మా దాడి సత్యలక్ష్మి, నారాయణరెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.





# నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్ట్ 11 పల్లె వెలుగు ప్రతినిధి:** 1-19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు.పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం,రక్తహీనత,ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు.అన్ని పాఠశాలలు,హాస్టల్స్,అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు.జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 69,652 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మంది మెడికల్ అధికారులు,నలుగురు ప్రోగ్రాం అధికారులు, అంగన్ వాడి కేంద్రాలు 604,ఆశాలు 415 మంది, మల్టీ పర్పస్ సిబ్బంది 60 మంది,142 మంది ఏ ఎన్ ఎమ్స్ పాల్గొంటున్నారని తెలిపారు.11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు.మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు.మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ,1సంవత్సరం నుండి2సంవత్సరాల వారికి సగం మాత్ర,రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బ ృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ కుమార్,వైద్యులు డా"ఉమాదేవి పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 ఆర్థిక సాయం

**యశోద దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**" యశోద ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన**



పల్లె వెలుగు దినపత్రిక కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన చన్న మోని యశోద అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి యశోద కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యశోద కుటుంబానికి రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ ప్రియా రమేష్ మాజీ సర్పంచ్ భారతమ్మ విట్టలయ్య మాజీ డైరెక్టర్ లయక్ అలీ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ మాజీ వార్డు సభ్యులు మల్లేష్ పవన్ నాయకులు రామ్ రెడ్డి క ృష?య్య రమేష్ డాక్టర్ శ్రీను పారేశా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు చెప్పిన ఎంపి డీకే అరుణ



పల్లె వెలుగు న్యూస్ పాలమూరు జిల్లాలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేసిన సందర్భంగా సోమవారం కేంద్ర విద్యాశాఖ నైపుణ్యాభివ ృద్ధి మరియు వ్యవస్థాపక శాఖ మంత్రి జయంత్ చౌదరిని పార్లమెంట్ లో కలిసిన ఎంపీ అరుణ కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరిని సన్మానించి, ప్రత్యేక క ృతజ్ఞతలు చెప్పిన ఎంపీ . అరుణ తమ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని అడిగిన వెంటనే మహబూబ్ నగర్ కు నవోదయ పాఠశాల మంజూరు చేసినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ గారికి పాలమూరు ప్రజలందరి తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు చెప్పిన ఎంపీ %ణఎ%. అరుణ

## రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుంది :మంత్రి శ్రీధర్ బాబు



భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి: కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మెగా ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.జిల్లా ఉద్యాన శాఖ అధికారి,ఏ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 11 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటని మొదటగా మొక్క నాటి ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేలో మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని, రైతులకి ఆర్థికంగా ఎదిగే అవకాశాలను చాలా వరకు కల్పిస్తుందని, నీటి వసతి కలిగిన ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటల వైపుగా ఈ ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఈ సందరరేగా ఆయన తెలపడం జరిగింది. రైతులు ఈ ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా మిరప, పత్తి, మొక్కజొన్న మరియు ఇతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది కనుక రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ పంటని ప్రోత్సాహాలు కల్పిస్తూ రైతులకి వెన్నదన్ను గా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్, ఉద్యాన శాఖ అధికారి మని, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.




## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన :మంత్రి శ్రీధర్ బాబు





భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి: కాటారం మండలంలో పలు అభివ ృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.మండల కేంద్రంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీపాద చిల్డ్రన్ పార్కు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అలాగే అంకుషాపూర్, నస్తురుపల్లి గ్రామాల్లో ఒక్కోటి రూ.50 లక్షల చొప్పున, మొత్తం రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చిదినేపల్లి, గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, రేగులగూడెం, వడిపిలవంచ, బూడిదపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు చేశారు.అలాగే కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియాలో మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలు ఏర్పాటు చేయాలి.

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి.**



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 11, పల్లె వెలుగు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ అద్వర్యంలో ఈ రోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని కలిసి శ్రీరాంపూర్ ఏరియా బస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లి సతీష్ అద్యక్షులు గౌరవ అద్యక్షులు చిలుముల విలాస్, జాగిరి రాజేష్, ప్రదాన కార్యదర్శి కుషనపెల్లి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెడపాక లక్ష్మణ్, నెలవేణి కుమార్, కార్యదర్శి జాగిరి రాజశేఖర్, పైడిపెల్లి సాయి కుమార్ గౌడ్ తడితరులు పాల్గొనరు.

## ఇసుక అధికలోడుతో తరలిస్తున్న ట్రాక్టర్స్ యజమాన్యపై చర్య తీసుకోవాలి



భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి: టేకుమట్ల మండలంలోని తహసిల్దార్ ఆఫీస్ లో సూపర్ డెంట్ విజయ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందరరేగా సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ..టేకుమట్ల మండలంలోని చలి వాగు ప్రవహిక ప్రాంతాల్లో ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల కోసం పర్మిషన్ తో తరలిస్తున్నారు.తరలించే క్రమంలో టాక్టర్స్ యజమానియం ఇష్టానుసారంగా అధికలోడుతో అధికారులు నిర?యించిన ధరలకు అనుగుణంగా కాకుండా వాళ్ళ ఇష్టమైన ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒక ఒక ట్రిప్ తో పర్మిషన్ ఉంటే చాలు రోజుకు ఎన్ని ట్రిప్పులు అయినా కొట్టుకుంటున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుంది.నియోజకవర్గం పరిధిలో కాకుండా తమ ఇష్టానుసారంగా పరకాల హనుమకొండ తరలిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తుని కలిగి ఉండాలి

**కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలసాని తిరుపతిరావు**




భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి: చిట్యాల మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు పౌరులు అందరు జాతీయ జెండా ను పట్టుకొని తిరంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలని దేశభక్తిని కలవచ్చు కావాలని భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్రం కలుగజేశారని ఈసారి 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ కూడా ఘనంగా నిర్వహించుకోవాలని యువత చెడుదారుల వైపు పోకూడదని ప్రతి ఒక్కరు సోదరా భావంతో కలిగి ఉండి మన దేశాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడానికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎంతోమంది మన దేశం వైపు చూస్తూ దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని మనందరం ఐకమత్యంగా ఉండి అలాంటి వారిని రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్ గౌడ్,మైదం శ్రీకాంత్,తీగల జగ్గయ్య,సుదగాని శ్రీనివాస్,గుండ సురేష్,మందల మొగిలి,గజనాల రవీందర్,చింతల రాజేందర్,మార్తా అశోక్,కదం రాజు,తీగల వంశీ,నీలి సుధాకర్ రెడ్డి,సాదా సాదానందం,బుర్ర ఆ భిక్షం,బుర్ర వితే ష్,గోల్కొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్ ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ మోడల్ స్కూల్ గా కేంద్రీకృతం చేయండి

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



కడ్తాల్ ఆగస్టు 11 పల్లె వెలుగు దినపత్రిక తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న తెలంగాణ మోడల్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ మోడల్ స్కూల్ గా కేంద్రీక ృతం చేయాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%ూచీ% రెడ్డి) అన్నారు. కడ్తాల్ గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ కు హైదరాబాద్ కార్యాలయంలో తెలంగాణ విద్య కమిషన్,ప్రత్యేక అధికారి జీనతారే అజ్మి సయ్యద్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ప్రాథమికోన్నత పాఠశాల, మరియు బాలికల ప్రాథమిక పాఠశాలలో ఉన్న సుమారు 600 మంది విద్యార్థులు మరియు 45 గురు అధ్యాపకులు ఉన్నారని, వీరందరినీ తెలంగాణ మోడల్ స్కూల్ విధానంతో ఏకీక ృతం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ,తెలంగాణ మోడల్ స్కూల్ విద్యావ్యవస్థలో ఏర్పాటుచేయబోతున్న మెరుగైన సౌకర్యాలు మరియు నూతన విద్యా మెళకువలు మా గ్రామానికి అందించాలని కోరినట్లు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భారత్ గౌడ్ జన్మదిన వేడుకలు

**భారత్ గౌడు ను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



పల్లె వెలుగు న్యూస్ వెల్దండ మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భారత్ గౌడ్ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భరత్ గౌడ్ ను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేపించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు సన్మా నించిన వారి లో పిసిబి మెంబర్ బాలాజీ సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపీపీ జయప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖునికి నిదర్శనం

**రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య రక్షకుడు**

**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా**

పల్లె వెలుగు న్యూస్ ఈరోజు ఓట్ చోరీ పై ఇండియా కూటమి సంసద్ టూ ఈసీ ర్యాలీ లో రాహుల్ గాంధీని, మల్లిఖా ర్జున, ప్రియాంక, కాంగ్రెస్ నాయకులు ఇండియా కూటమి నాయకులను అరెస్టు చేసిన దానికి నిరసనగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజాస్వామ్యం పరిరక్షణ కు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ వ్యవహారాన్ని ఖండిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలలో అదేవిధంగా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మరియు ఈసీ కుమ్మక్కై దొంగ ఓట్లు స ృష్టించి ఆయా రాష్ట్రాలను మరియు కేంద్రాన్ని కేంద్రంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి దొంగ ఓట్లే కారణం అని రాహుల్ గాంధీ గారు ఆరు నెలల నుండి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో తిరిగి ప్రజావాదానికి ఎగ్జిట్ పోల్స్ కు ఏమాత్రం పొంతన లేకుండా వచ్చిన ఎలక్షన్ రిజల్ట్ ను చూసి ఈసీ దగ్గర ఓటర్ లిస్టు తీసుకుని దేశంలో కొన్ని ప్రాంతాల సెలక్ట్ చేసుకుని సర్వే చేయగా ఎంక్వయిరీ చేయగా నలుగురు ఉన్న ఇంట్లో 40 ఓట్లు 50 ఓట్లు దొంగ ఓట్లు స ృష్టించి ఆ యొక్క ఇంటి నెంబర్లకు సైతం ఇంటి నెంబర్ 0 సున్నాగా చూపించి దొంగ ఓట్లతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అదేవిధంగా కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవడానికి ఖండిస్తూ రాహుల్ గాంధీ గారు బీజేపీ ని మరియు ఈసీ ని ప్రశ్నించగా తమ తమ రాష్ట్రాల్లో ఉన్నటువంటి వెబ్సైట్లను బందు చేసి ప్రజలకు ఎలాంటి సమాచారం తెలియకుండా ఎదురు దాడిగా రాహుల్ గాంధీ గారిని ప్రమాణం చేస్తావా అని కేంద్రం బిజెపి ఈసీ అనడం వెబ్సైట్లను బంద్ చేయడం ప్రజాస్వామ్య ఉల్లంఘన నిదర్శనం దీన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ గారిని తన తోటి నాయకులను ప్రజాస్వామ్యంగా పని చేయాలనీ కోరితే అరెస్ట్ చేస్తారా అని మోడీ బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో మోడీ కి వ్యతిరేకంగా నినాదాలతో కూడిన ర్యాలీ తీసి మోడీ గారు దిష్టి మోడీ గారు దిష్టిబొమ్మలు తగల పెట్టడం జరిగింది పెట్టడం రాహుల్ గాంధీ తీసుకున్నటువంటి మంచి కార్యక్రమం ప్రజాస్వామ్యాన్ని బతికించడానికి అని ప్రజలంతా విశ్వసిస్తూ ప్రజలంతా రాహుల్ గాంధీ గారి వెంటనే ఉన్నారని వరన్నారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, బాలరాజ్, కందికంటి యాదయ్య గౌడ్,, రామక ృష?, శేఖర్ గౌడ్, జహంగీర్ అలీ, రామచందర్ నాయక్, శిలారి, మాజీ సర్పంచ్ రాము నాయక్, మల్లేష్, తులసిరాం సికిందర్, శ్రీశైలం మాదారం రాజు, కేశని వెంకటేష్,, రమేష్, శ్రీను, విజయ్, నర్సింహా, శ్రీను, నరేష్ దస్తగిరి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.మహేష్..



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 11, పల్లె వెలుగు** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం. వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నం.2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్ కె 6, కృష? కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూర్ లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎం. ఎల్. టి. 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా భక్త మార్కండేయ పండుగ ఉత్సవాలు

**- పెద్దకడుబూరు గ్రామంలో భక్త మార్కండేయ స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు...**

**- పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం...**



**(పల్లె వెలుగు న్యూస్) ఆగస్టు 11** పెద్దకడబూరు మండలం :- సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఘనంగా భక్త మార్కండేయ స్వామి పండుగ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ పెద్దలు మాట్లాడుతూ మార్కండేయ రుషి మహాశివ భక్తుడు మరియు గొప్ప ఎళీళీషి అయిన మార్కండేయుడిని పూజించడానికి ఈ పవిత్రమైన పండుగని అన్నారు. మార్కండేయుడు ఎళీళీషి భృగు ఎళీళీషి వంశంలో జన్మించాడని, అనేక పురాణాలలో ఆయన శివుడు మరియు విష?వుల గొప్ప భక్తుడిగా ప్రస్తావించబడడం జరిగిందన్నారు. ఆయన పేరు 'మార్కండేయ పురాణం'. మార్కండేయ మరియు జైమిని మహర్షి మధ్య జరిగిన గొప్ప సంభాషణ. మార్కండేయ రుషి గురించి భాగవత పురాణంలో అనేకసార్లు మరియు మహాభారతంలో కూడా ప్రస్తావించబడిందన్నారు. ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశి జిల్లాలోని యమునోత్రి ఆలయానికి ట్రెక్కింగ్ మార్గంలో 'మార్కండేయ తీర్థం' అని పిలువబడే భక్త మార్కండేయుడికి అంకితం చేయబడిన పవిత్ర స్థలం ఉందని తెలిపారు. పెద్దకడబూరు మండలం మార్కండేయ ఆలయంలో సోమవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటంతో జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు ఏకరూప దుస్తులతో భక్తి పాటలతో ఉఛ్ఛారేులు మండల ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం ఆలయం వద్ద గణపతి పూజ, మార్కండేయ స్వామిప్రత్యేక పూజలు, హెూమం, పూరా?హుతి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు సాలె వగ్గా సొసైటీ నెంబర్ హనుమేష్, వగ్గా లక్ష్మీనారాయణ, పుట్ట తిమ్మప్ప, కొంగతి నాగరాజ్, వగ్గా పెద్ద నరసప్ప, వగ్గా పెద్దా హనుమంతప్ప, వగ్గా వీరంజి, వగ్గా తిక్కన్న, వగ్గా వెంకన్న, వగ్గ లచ్చప్ప, వగ్గ సాంబశివ మరియు తదితరులు పాల్గొన్నారు...

# సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది..?

**- ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సచివాలయం 01...**

**- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమే ఇందుకు కారణమా...**

**- ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని - రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనయ్య డిమాండ్...**



**(పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 11 :-** కర్నూలు జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం, మండల కేంద్రమైన పెద్దకడుబూరు సచివాలయం 01 లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని, ఉదయం 11 గంటలైన సచివాలయ సిబ్బంది రాకపోవడంపై రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనయ్య అసహనం వ్యక్తపరిచారు. సచివాలయం సిబ్బంది వేలకు విధులకు రాకపోవడం, మండల ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, కానీ చూసి చూడనట్టు పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ తేజా మౌనంగా ఉండటం, వారి ప్రభుత్వ ఉద్యోగంనకు తూట్లు పొడవటం లాంటిదని మండిపడ్డారు. ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఇలాంటి సచివాలయం ఉద్యోగులు మరియు పంచాయతీ కార్యదర్శిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ డిమాండ్ చేశారు. రెగ్యులర్ పంచాయతి కార్యదర్శిగా సాయి తేజా పెద్దకడుబూరు గ్రామానికి వచ్చి రెండు నెలలు గడిచిన గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ఏమాత్రం నోచుకోలేని గ్రామంగా ఈ గ్రామం ఉందని, వర్షపు నీరుతో గ్రామము మొత్తం డ్రైనేజీలు గలీజ్ మయంగా మారినా కూడా ఆయన పంచాయతీని ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కార్యాలయానికి రావడం- కూర్చోవడం - వెళ్లడం అన్న తరహాలో అయన విధులు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో ఇంత చోద్యం జరుగుతున్న కూడా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు... అలాగే రెండు సచివాలయాలలో సరైన సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనం ఇస్తున్నాయని విమర్శించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే రైతులు, ప్రజలకు సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో నిరాశతో ప్రజలు వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం మధ్యాహ్నం ఒంటి గంటైనా సిబ్బంది లేకపోవడం దారుణమని ఆరోపించారు. కావున తక్షణమే అధికారులు స్పందించి సమయపాలన పాటించని సచివాలయ సిబ్బందిపై మరియు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు...



# ప్రజల కడుపు నింపేందుకే సన్న బియ్యం చారిత్రాత్మక పథకం



## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**భూపాలపల్లి ఆగస్టు 11 పల్లె వెలుగు ప్రతినిధి:** పేద ప్రజలు కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్ లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుంబానికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మన ప్రభుత్వం మార్పు కోరుతావున్నదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 277 రేషన్ దుకాణాల ద్వారా అలాగే కాటారం డివిజన్ లోని 101 దుకాణాల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 60,438 మంది నూతన కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా ప్రతి నెలా 362 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ పథకం పేదవారి జీవితాల్లో మార్పు తెచ్చే పదకమని తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో ప్రభుత్వం మార్పు కోరుకుంతుందని తెలిపారు. జిల్లాలో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ నడుస్తున్నామని, గత ప్రభుత్వంలో బిల్లు కట్టక పోతే కనెక్షన్ కట్ చేశారన్నారు. పేద కుటుంబానికి ఇబ్బంది జరగ కూడదని ప్రభుత్వం ఏర్పాటు కాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 52 వేల కుటుంబాలకు 26 కోట్లు రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం మంజూరు చేసి నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టి అందిస్తామని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరు చేశామని, రానున్న రోజుల్లో ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 వేల కోట్లు ఇచ్చామని, 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేశామని, 75 వేలు కోట్ల రూపాయలు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అప్పులు చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ వైపు నడిపిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి ఉండాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోముందుకు తీసుకు వెళతామని తెలిపారు. విద్యా వ్యవస్థను సైతం బలోపేతం చేస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించబోతున్నామని తెలిపారు. దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించేలా సరస్వతి పుష్కరాలు నిర్వహించామన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలి. మా నాన్న శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ ప్రాంత మహిళలకు, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో రేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలని, ప్రభుత్వం మీ సమస్య తీరుస్తుందని తెలి పారు. ప్రజా సేవలు అధికారులు ప్రజల మన్ననలు పొందాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, పి ఎస్ సి ఎస్ చైర్మన్లు ప్రశాంత్, మొండయ్య, ఉపాధి హామీ పథకం రాష్ట్ర మెంబర్ రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాల్లో ముగిశాయి. రియాల్టీ, ఆటో స్టాకుల మద్దతుతో సూచీలు రాణించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 746 పాయింట్ల లాభంతో 80,636కి ఎగబాకింది. నిఫ్టీ 221 పాయింట్లు పెరిగి 24,585కి చేరుకుంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 87.66గా ఉంది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, బీఈఎల్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

# జలదుర్గం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ సి ఐ టి యు అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.



**పల్లెవెలుగు ఆగస్టు 11:** జలదుర్గం కార్యక్రమంలో నాయకుడు నేసే శ్రీనివాసులు, వై.సి.పి తరుపున మండల కోఅప్షన్ మెంబర్ రసూల్, యం.పి.టి.సి జయరామయ్య, దామోదర్, ఊజర్ల పెద్దన్న, శివనాగిరెడ్డి, సుధాకర్, అవాజ్ కమిటీ నాయకుడు మాసూం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సెనగల మహేంద్ర, చికెం నాగరాజు, బగ్గీ మల్లికార్జున, ఖాజభాష, భువాజీ హుస్సేన్వలి, చాకలి మధు,ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకుడు రాసిపోగుల నాగేశ్వరావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు రాసిపోగుల ప్రతాప్, గౌండా యూనియన్ నాయకులు, వడ్డే శ్రీనివాసులు, మధు, హుస్సేన్, చెన్నకేశవులు, వెంకట రమణ, రాసిపోగుల నరేష్, బాషా, కురువ సంఘం నాయకులు మంచాల సుబ్బరాయుడు, లైబ్రరీ రామాంజనేయులు, ఉన్నీగొర్ల రంగడు, శౌంతి కృష?మూర్తి, ఎరుకలి సంఘం నాయకులు, సురేష్, రమేష్, బలిజ సంఘం నాయకులు, జీవనమూర్తి, కందుకూరి రామయ్య, సూర్య నారాయణ, రజక సంఘం నాయకులు చాకలి సూరి, సుంకన్న, ముస్లిం మైనారిటీ సంఘం నడిమిదొడ్డి ఫకీర్, ముల్లా చాంద్,వికలాంగుల సంఘం తరుపున కుంటి ప్రసాద్, శ్రీకృష? హెూటల్ యజమాని విశ్వనాథ్ శెట్టి,ఫోటో గ్రాఫర్ భువాజీ హుస్సేన్ బాషా, వాల్మీకి యువజన నాయకుడు మీనిగే రామాంజీ, గ్రామ రైతులు, నేసే గోవిందు, బొచ్చు వీరభద్రుడు, తెలుగు నారాయణ, పూట్లూరి శివ, బోయ కంబగిరి రాముడు, బోయ మధు, గ్రామ ప్రజలు సంపూర? మద్దతు తెలిపారు.

# మూలం ఆ ముగ్గురే

**ఏసీబీ కోర్టుకు రెండో అభియోగపత్రం**
**మద్యం నోట్‌ఫైల్స్ సైతం ధ్వంసం**
**సరఫరా ఆర్డర్ల వివరాలు మాయం**
**ఐపీఎస్ పీఎస్ఆర్ సూచనతోనే ఫైళ్లు నాశనం**
**దీనిపై చర్యలకు యత్నించిన రజత్ భార్గవపై ఒత్తిడి**
**చార్జిషీట్‌లో ఆయన వాంగ్మూలాన్నీ జతచేసిన సిట్**
**లిక్కర్ ముడుపులతో భారీగా భూములు.. ఆస్తులు**
**ఎక్కడెక్కడ ఏం కొన్నదీ పక్కా ఆధారాలతో నిర్ధారణ**



"ఆ ముగ్గురే మద్యం ముడుపుల రూటింగ్ చేశారు. బినామీ, కుటుంబ సభ్యుల పేర్లతో అక్రమాస్తులు పోగేసుకున్నారు. సీనియర్ ఐపీఎస్ పీఎసఆర్ ఆంజనేయులు సూచన మేరకు మద్యం ఆర్డర్ల వివరాలు ధ్వంసం చేశారు" అని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) కోర్టుకు వివరించినట్టు తెలిసింది. జగన్ హయాంలో జరిగిన రూ.3500 కోట్ల మద్యం స్కామ్‌పై 'సిట్' ఇప్పటికే ఒక చార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి అనుబంధంగా సోమవారం మరో చార్జిషీటును కోర్టుకు సమర్పించింది. ఇందులో... ముగ్గురు నిందితుల పాత్రను వివరించినట్లు తెలిసింది. మాజీ సీఎం కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్? మోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప... ఈ ముగ్గురూ ముడుపులు భారీగా తీసుకుని బినామీలు, కుటుంబ సభ్యుల పేరుతో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు స్పష్టంగా పేర్కొన్నట్టు సమాచారం. మద్యం ఆర్డర్లకు సంబంధించిన ఓఎఫ్ఎస్ ఆధారాలను వడ్డేశ్వరంలో(తాడేపల్లి దగ్గర్లో) ధ్వంసం చేశారని వెల్లడించింది. 2023 నవంబరు 2న సమావేశమై ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు సూచన, సిఫారసు మేరకు ధ్వంసం చేసినట్లు కోర్టుకు తెలిపినట్టు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. లిక్కర్ స్కామ్ కేసులో కింగ్ పిన్ రాజ్ కసిరెడ్డి, సత్యప్రసాద్, పీఎస్ఆర్ ఆంజనేయులు, వాసుదేవ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్? మోహన్ రెడ్డి పలుమార్లు సచివాలయంలో, తాడేపల్లిలో సమావేశమైనట్లు ఆయా లొకేషన్లను 'సిట్' సాంకేతిక ఆధారాలతో గుర్తించింది. ఆ వివరాలను చార్జిషీటులో పొందుపరిచింది. లిక్కర్ కుంభకోణంతోసంబంధం ఉన్న వ్యక్తులతో పీఎస్ఆర్ ఆంజనేయులు 65సార్లు మాట్లాడినట్లు నిరూపించే కాల్ డేటాను సేకరించింది. నిందితుల నెంబర్లు, మాట్లాడిన సమయం, తేదీతో సహా వివరించింది. దీపికా బార్ అండ్ రెస్టారెంట్ సెల్ టవర్ పరిధిలో వీరందరి నంబర్లను ట్రేస్ చేసింది. అక్కడ పలుమార్లు గంటల కొద్ది లంచ్ నుంచి డిన్నర్ దాకా సమావేశమైనట్లు కోర్టుకు ఆధారాలు అందజేసింది. వీరి మధ్య నడిచిన ఫోన్‌కాల్స్‌తో పాటు వాట్సాప్ సందేశాలు,ఇతర రికార్డులూ సమర్పించింది.

**చర్యలు వద్దంటూ రజత్ భార్గవపై ఒత్తిడి..** రజత్ భార్గవ, వివేక్ యాదవ్‌తోపాటు ఓఎస్డీ నాగేశ్వరరావు, వాసుదేవ రెడ్డి 2024 ఫిబ్రవరి 20న సచివాలయంలో సమావేశమయ్యారు. లిక్కర్ వ్యవహారానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు ఉంచొద్దని ఆ సమావేశంలో పీఎస్ఆర్ ఆంజనేయులు వారిని అప్రమత్తం చేశారు. అడ్డగోలుగా ఓఎఫఎస్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలకు రజత్ భార్గవ మెమోలు ఇవ్వగా, బాధ్యులపై చర్య తీసుకోవద్దంటూ ధనుంజయ్ రెడ్డి, కృష్? మోహన్ రెడ్డి ఒత్తిడి చేసినట్లు సిట్ వివరించింది. 2023లో పాత ఓఎఫ్ఎస్‌లు అన్నీ తీసుకొచ్చి ఆ తేదీలతో సంతకాలు చేయాలని తనపై ఒత్తిడి చేయగా, తాను తిరస్కరించానంటూ రజత్ భార్గవ ఇచ్చిన వాంగ్మూలాన్ని సిట్ చార్జిషీట్‌కు జత చేసింది.

**ఆస్తులు పోగేశారు..** జగన్‌తో నిరంతరం ఉండే ధనుంజయ్ రెడ్డి, కృష్?మోహన్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్‌లో శాశ్వత డైరెక్టర్ జగన్ భార్య భారతికి నమ్మిన బంటు బాలాజీ గోవిందప్ప లిక్కర్ ముడుపుల సొమ్ముతో భారీగా ఆస్తులు కూడబెట్టారంటూ.. అందులో తాము గుర్తించిన కొన్నింటిని సిట్ వివరించింది. కృష్?మోహన్ రెడ్డి బాన్స్‌వాడలో భార్య చెల్లెలు లక్ష్మీ నిహారిక పేరుతో ఆస్తులు కొన్నారు. కుమారుడు రోహిత్ రెడ్డి పేరుతో నెల్లూరు జిల్లా కోవూరులో ఆస్తులు కొనుగోలు చేశారు. బాలాజీ గోవిందప్ప నైమిషా ఇన్ ఫ్రా ఎల్ఎల్‌పీ పేరుతో 2021లో ఆస్తులు కొన్నారు. భార్య ప్రియా బాలాజీ పేరుతోనూ ఆస్తులు ఉన్నాయని సిట్ తెలిపింది. ఇందుకు సాక్ష్యంగా వారి ఆస్తులకు బినామీ అయిన గన్నాబత్తుల వరప్రసాద్(40శాతం) వాంగ్మూలాన్ని కోర్టుకు చూపించింది. ముడుపుల డబ్బు మొత్తం ఎస్ఎస్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్లోనే గోవిందప్ప తీసుకున్నట్లు స్పష్టం చేసింది. అలా తీసుకున్న సొమ్ములో నుంచి మూడుకోట్ల రూపాయలతో కుమారుడు సంజయ్ బాలాజీ, కుమార్తె నికిత బాలాజీ పేర్లతో ఆస్తులు కొన్నట్లు తెలిపింది. భార్య పేరుతో గండిపేట, నార్సింగిలో ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఆధారాలు సమర్పించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో 2019 జూన్ నుంచి 2024 మే వరకూ అత్యంత కీలకంగా కె. ధనుంజయ్ రెడ్డి వ్యవహరించారు. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం పాలసీ రూపకల్పన నుంచి రాజ్ కసిరెడ్డి గ్యాంగ్ వసూలు చేసిన ముడుపులు అంతిమ లబ్ధిదారుకు చేర్చే వరకూ ఆయన ఏమేమి చేశారనేది చార్జిషీట్‌లో వివరించినట్లు తెలిసింది. హైదరాబాద్, తాడేపల్లిలో లిక్కర్ సిండికేట్ నుంచి తీసుకున్న ముడుపుల సొమ్ములో తన వాటా సొమ్మును బినామీల పేర్లతో ఎక్కడెక్కడ ధనుంజయ్‌రెడ్డి పెట్టుబడులు పెట్టారో ఆధారాలతో వివరించినట్లు తెలిసింది. ఇక.. ఏ1 రాజ్ కసిరెడ్డి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పరిసరాల్లో 30.25ఎకరాల 11ఆస్తులు కొనుగోలు చేశారు. వీటి విలువ కోట్లాది రూపాయల్లో ఉంటుంది. రాజ్ కసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాశ్ రెడ్డి డిస్టిలరీస్ తరపున ఆర్థిక లావాదేవీలు జరిపారు. 2019 అక్టోబరు 13న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, విజయ సాయిరెడ్డి, రాజ్ కసిరెడ్డి, వాసుదేవ రెడ్డి, సత్య ప్రసాద్ సమావేశం అయ్యారు. అప్పటి సీఎస్ సిఫారసులు దిక్కరించి సత్యప్రసాద్, వాసుదేవ రెడ్డిని దోపిడీకి అనుగుణంగా నియమించిన విషయాన్ని సైతం సిట్ ప్రస్తావించింది. కాగా, వైసీపీ మద్యం కుంభకోణం కేసులో మొత్తం 48మంది నిందితులు కాగా పది మంది వ్యక్తులు, తొమ్మిది సంస్థల పాత్రపై రెండు చార్జిషీట్లలో సిట్ కోర్టుకు వివరించింది. రాజ్ కసిరెడ్డి, మిథున్ రెడ్డి సహా ఇప్పటికే 12మంది అరెస్టై జైల్లో ఉన్నారు.

## జలదుర్గం గ్రామాన్ని మండలం చేయాలి.




**పల్లెవెలుగు ఆగస్టు 11:-** బాదుడే బాదుడు కార్యక్రమానికి జలదుర్గం గ్రామానికి వచ్చినప్పుడు, చంద్రబాబు నాయుడు గారు జలదుర్గం గ్రామాన్ని మండలం చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని మండల కో ఆప్షన్ మెంబర్ జలదుర్గము రసూల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలానికి తగిన జనాభా మరియు అన్నిసౌకర్యాలు, అన్నివసతులు ఉన్నాయని అధికారులకు గుర్తు చేశారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ లో నారా చంద్రబాబు నాయుడు గారు, జలదుర్గం ప్రచారంలో కోట్ల సూర్య ప్రకాశరెడ్డి గారు, హామీ ఇచ్చారని రసూల్ గుర్తు చేశారు.రేపు జలదుర్గం గ్రామములో అన్ని రాజకీయ పార్టీలతో కలిసి మండలం కొరకు సంతకాల సేకరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీసీ మదయ్య, మాసూం, నెల్లూరి నాగరాజు, బషీర్, రజాక్ పాల్గొన్నారు.

## సీమలో భైరవగుండాల అందాలు



కరువు మాత్రమే కనిపించే రాయలసీమలో ప్రకృతి ప్రసాదించిన అందాలివి. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలోగల భైరవగుండాల జలాశయం పరిసరాల్లో నల్లమల అందాలు కనువిందు చేస్తున్నాయి. ప్రస్తుత వర్షాలకు జలాశయం నిండుకుండలా ఉంది. జలాశయానికి ఎగువ కొండల నుంచి వర్షపు నీటితో పాటు తెలుగు గంగ ప్రాజెక్టు నుంచి కూడా వరద వస్తోంది. పచ్చని కొండలు, పచ్చదనంతో నిండిన పరిసరాలతో జలాశయం, టీజీపీ కాలువలో ప్రవహిస్తున్న నీరు మనోహరంగా కనిపిస్తోంది. ఈ ప్రకృతి అందాలు సందర్శకులను ఆహ్లాదపరుస్తున్నాయి.

## రేపు అల్పపీడనం

**వాయుగుండంగా బలపడే అవకాశం**
**రాష్ట్రానికి భారీ వర్షసూచన**
**ఉమ్మడి కర్నూలు జిల్లాలో భారీ వర్షం**
**ప్రమాదకరంగా కుందూనది**
**నీట మునిగిన పంటలు**
**లోతట్టు కాలనీలు జలమయం**
**పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

ఉత్తరకోస్తా, దానికి ఆనుకుని తెలంగాణ పరిసరాల్లో సోమవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. వాతావరణ అనిశ్చితితో సముద్రం నుంచి తేమగాలులు కోస్తాపైకి వీచాయి. వీటి ప్రభావంతో కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. అక్కడక్కడ భారీవర్షాలు పడ్డాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరపి లేని వానకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. కుందూనది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. నది పరీవాహక ప్రాంతాల్లోని వరి, మినుము, మొక్కజొన్న పంటలు పూర్తిగా నీట మునిగాయి. కుందూనది వంతెనలపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

**నేడు కోస్తా, సీమల్లో భారీ వర్షాలు..** మంగళవారం కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశాకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడనుందని, ఆ తర్వాత రెండు రోజుల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈనెల 16వ తేదీ వరకు కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని తెలిపింది. 13 నుంచి 15వ తేదీ వరకు కోస్తాలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. మంగళవారం రాష్ట్రంలోని పలు చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

**శ్రీశైలానికి భారీగా వరద** ఎగువ నుంచి వస్తున్న వరదతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పాదన ద్వారా 66,202 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు, ప్రస్తుతం 881.80 అడుగులకు చేరింది. డ్యాంలో 197.9120 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



## గుండె కు పేస్ మేకర్

మన అందరికీ గుండె లయబద్ధంగా 70-80 రేటు తో కొట్టుకుంటుంది అని తెలుసు..అది ఎందుకలా జరుగుతూ ఉంటుంది అంటే హార్ట్ లో ఒక న్యాచురల్ ఫేస్ మేకర్ ఉంటుంది అది %బూా% నోడ్ అని అంటారు.. దాని ద్వారా మనకు క్రమబద్ధంగా ఇంపల్సులు హార్ట్ లో ప్రసరిస్తూ ఉంటాయి.. మధ్యలో కరి?క జటరికా కలిసే చోట ఏవీ %గూఎ% నోడ్ అని ఇంకొకటి ఉంటుంది.. అది ఒక స్టాపర్ లాంటిది అక్కడ నుంచి ఈ ఇంపల్సెస్ వెంట్రుకల్స్ కు జఠరికలకు పోతాయి.. ఒకవేళ %బూా% నోడ్ ఫెయిల్ అయితే ఏవి %గూఎ% నోడ్ పేస్ మేకర్ గా మారుతుంది...

కాకపోతే రకరకాల జబ్బుల వలన హార్ట్ రేట్ తగ్గిపోయినప్పుడు 60 కంటే పడిపోతే పేస్ మేకర్ పెట్టవలసిన అవసరం డాక్టర్లు చెబుతూ ఉంటారు... చాలామంది ఈ పేస్ మేకర్ లో ఎంత ఖరీదు అయితాయి ఇవి అవసరమా అని ప్రశ్నిస్తూ ఉంటారు.. పేస్ మేకర్లలో చాలా రకాలు ఉన్నాయి.. అవి ఎంత ఖరీదైతాయి.. అవి ఎలా వాడుతారో అనేది ఒకసారి తెలుసుకుందాం... రండి.. హార్ట్ పేస్‌మేకర్ అనేది అసాధారణ గుండె లయలను (అరిథ్మియా) నియంత్రించడంలో సహాయపడటానికి ఛాతీలో అమర్చబడే ఒక చిన్న వైద్య పరికరం. ఇందులో ఒక లిథియం బ్యాటరీ ఉంటుంది అది పది సంవత్సరంల వరకు పనిచేస్తుంది.. ఈ బ్యాటరీ ఉండే పరికరాన్ని చాతి ఎడమ భాగాన ఒక చిన్న గాటు పెట్టి చర్మం కింద అమరుస్తారు.. దీనిని గుండెలోకి ఒక వైర్ ద్వారా అంటే లీడ్ ద్వారా ప్రవేశపెడతారు...అనేక రకాల పేస్‌మేకర్‌లు ఉన్నాయి, ప్రతి ఒక్కటి నిర్దిష్ట గుండె పరిస్థితులు మరియు రోగి అవసరాల కోసం రూపొందించబడింది.

**1. సింగిల్-ఛాంబర్ పేస్‌మేకర్**

ఇది ఎలా పనిచేస్తుంది: గుండె యొక్క ఒక గదిని ప్రేరేపిస్తుంది - కుడి కరి?క లేదా కుడి జఠరిక. వీటి కోసం ఉపయోగిస్తారు: బ్రాడీకార్డియా (నెమ్మదిగా హృదయ స్పందన రేటు) లేదా నెమ్మదిగా జఠరిక ప్రతిస్పందనతో కరి?క దడ ఉన్న రోగులు. లీడ్ ఉంచడం: ఒక లీడ్ లేదా వైర్ రెండింటిలోనూ చొప్పించబడుతుంది:కుడి కరి?క (సైనస్ నోడ్ పనిచేయకపోవడం కోసం), లేదా కుడి జఠరిక (మరింత సాధారణం).

**2. డ్యూయల్-ఛాంబర్ పేస్‌మేకర్** ఇది ఎలా పనిచేస్తుంది: ఎగువ మరియు దిగువ గుండె గదుల మధ్య సమన్వయాన్ని నిర్వహించడానికి కుడి కరి?క మరియు కుడి జఠరిక రెండింటినీ ప్రేరేపిస్తుంది.వీటి కోసం ఉపయోగిస్తారు: %గూఎ% బ్లాక్ లేదా సిక్ సైనస్ సిండ్రోమ్ ఉన్న రోగులు. లీడ్ ఉంచడం: కుడి కరి?కలో ఒక లీడ్, కుడి జఠరికలో ఒకటి.

**3. బైవెంట్రిక్యులర్ పేస్‌మేకర్ (కార్డియాక్ రీసింక్రొనైజేషన్ థెరపీ** ఇది ఎలా పనిచేస్తుంది: గుండె సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎడమ మరియు కుడి జఠరికల సంకోచాలను సమన్వయం చేస్తుంది. వీటి కోసం ఉపయోగిస్తారు: గుండె వైఫల్యం మరియు వెంట్రిక్యులర్ డిస్‌సింక్రొనీ ఉన్న రోగులు (ఉదా., ఎడమ బండిల్ బ్రాంచ్ బ్లాక్). లీడ్ ఉంచడం: కుడి కరి?క, కుడి జఠరిక, ఎడమ జఠరిక (కరోనరీ సైనస్ ద్వారా).

**4. లీడ్ లేని పేస్‌మేకర్** ఇది ఎలా పనిచేస్తుంది: కాథెటర్ ద్వారా నేరుగా కుడి జఠరికలోకి అమర్చబడిన చిన్న గుళిక.వీటి కోసం ఉపయోగిస్తారు: సింగిల్-ఛాంబర్ పేసింగ్ అవసరమయ్యే ఎంపిక చేసిన రోగులు. ప్రయోజనాలు: లీడ్‌లు లేదా సర్జికల్ పాకెట్ లేదు ? తక్కువ సమస్యలు.

**5. రేటు-ప్రతిస్పందించే పేస్‌మేకర్** ఇది ఎలా పనిచేస్తుంది: సెన్సార్‌లను ఉపయోగించి శారీరక శ్రమ లేదా శ్వాస రేటు ఆధారంగా హృదయ స్పందన రేటును స్వయంచాలకంగా సర్దుబాటు చేస్తుంది.వీటి కోసం ఉపయోగిస్తారు: క్రోనోట్రోపిక్ అసమర్థత ఉన్న రోగులు (కార్యాచరణ సమయంలో గుండె తగిన విధంగా వేగవంతం కాదు).

**తాత్కాలిక పేస్‌మేకర్** ఇది ఎలా పనిచేస్తుంది: పేసింగ్ లీడ్‌లు తాత్కాలికంగా చొప్పించబడిన బాహ్య పరికరం. వీటి కోసం ఉపయోగిస్తారు: అత్యవసర పరిస్థితులు లేదా గుండె శస్త్రచికిత్స తర్వాత. **రకాలు:** ట్రాన్స్‌వీనస్ఎపికార్డియల్ ట్రాన్స్‌క్యుటేనియస్ (చర్మంపై ఉంచిన ప్యాడ్‌లు)


1,80,000 -- 3,00,000
2,40,000 -- 3,25,000
2,20,000 -- 3,00,000 (జ=-ా)
7,50,000 -- 10,00,000ం

భారతదేశంలో వివిధ రకాల పేస్‌మేకర్‌ల అంచనా వ్యయాలు

**1. సింగిల్-ఛాంబర్ పేస్‌మేకర్** పరికర ధర: 45,000%--?1,50,000శస్త్రచికిత్స ం ఆసుపత్రి బస: ప్రైవేట్ ఆసుపత్రులలో, ప్యాకేజీ ఖర్చులు సాధారణంగా మొత్తం ?1,80,000%--?3,00,000 ప్రభుత్వ ఆసుపత్రులలో: పరికర ధర ?40,000%--?%50,000 వరకు ఉండవచ్చు

**2. డ్యూయల్-ఛాంబర్ పేస్‌మేకర్** సుమారు. పరికరం ం శస్త్రచికిత్స ప్యాకేజీ ఖర్చు: ?2,40,000%--?3,25,600 మరింత అధునాతన డ్యూయల్-ఛాంబర్ సిస్టమ్‌లు (ఉదా. %వీ=×%-సేఫ్ లేదా బ్రాండెడ్ మోడల్‌లు) ?3 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ధరకు చేరుకోవచ్చు

**3. బైవెంట్రిక్యులర్ పేస్‌మేకర్** ధర పరిధి: %జ=-ా% కోసం ?2,22,000%--?%2,96,000బీ టాప్ ప్రైవేట్ సెంటర్లలో %జ=-ణ% (డీఫిబ్రిలేటర్‌తో) ప్యాకేజీలు ?7,54,800%--?10,06,400




మెడికల్ టూరిజం ప్లాట్‌ఫామ్‌లలో: మొత్తం %జ=% ఇంప్లాంట్ సర్జరీ ప్యాకేజీలు %ఖూణ11,800 (?%9 లక్షలు) నుండి %ఖూణ25,000 (?%20 లక్షలు) వరకు ఉండవచ్చు, అయితే పరికరం-మాత్రమే ఖర్చులు తక్కువగా ఉండవచ్చు (ది%ఖూణ3,000-9,500)

**4. మొత్తం పేస్‌మేకర్ ఇంప్లాంట్ సర్జరీ ప్యాకేజీ**

లి ఢిల్లీ, ముంబై, బెంగళూరు మొదలైన ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులలో, మొత్తం ప్యాకేజీలు (పరికరం ం విధానం ం స్టే ం పరీక్షలు) సాధారణంగా ?3 లక్షల నుండి ?4.75 లక్షల పరిధిలోకి వస్తాయి

చిన్న నగరాలు లేదా ప్రభుత్వ సెటప్‌లలో, ఖర్చులు తక్కువగా ఉంటాయి, తరచుగా ?1.5%--%2 లక్షలు మీకు ఒకవేళ పేస్ మేకర్ అవసరమైతే ఎటువంటి పేస్ మేకర్ కావాలి అనేది మీ వైద్యుని సంప్రదించి మీరు నిర?యం తీసుకోవాల్సి ఉంటుంది... మీ ఆర్థిక పరిస్థితిని బట్టి మీరు దీనిని ఒక అంచనాగా భావించి మీరు మంచి నిర?యం తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది..డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి %మీా వీజప్త్రగుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు

ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు



పద్మశాలి నాగేంద్రుడు
పల్లె వెలుగు
కర్నూలు బ్యూరో
9490974408

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com